www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 19- 12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 91 | పేజీలు : 12 + 12 వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## జల జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికీ మంచినీరు

### 55 లీటర్లు ఒక మనిషికి ఇచ్చేలా కార్యాచరణ డిప్యూటీ సీఎం పవన్‌కుమార్

అమరావతి,(నినాదం): జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి పంపు, వాటి ద్వారా నాణ్యమైన మంచినీరు అందించాలనేది లక్ష్యమన్నారు. 2019 ఆగష్టులో ప్రారంభమైనప్పటికీ నీటిని అందించడానికే పరిమితం అయ్యిందని.. 2024 నాటికి మరింత బలోపేతం చేసి రోజూ నీటి సరఫరా చేయాలన్నారు. 55 లీటర్లు ఒక మనిషికి ఇచ్చేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మోడీ కలను మరింత సాకారం చేసేలా అడుగులు వేస్తున్నామన్నారు.



నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులు గుర్తించి పరిష్కారం చూస్తున్నామని.. అమృతధార ద్వారా లోపాలు, ఇబ్బందులు సరిచేసి మంచినీటిని అందిస్తామన్నారు. నేడు నీరు ఎంత ఎక్కువ తాగితే అంత మంచిది అంటున్నారని.. నీరు దొరకని సమయాల్లో



మనకు ఆ విలువ ఏమిటో తెలుస్తుందన్నారు. పొలిటికల్‌గా ఆకాశం అంత పందిరి వేస్తాం అన్నట్లుగా హామీలు ఇస్తామని.. కానీ ఆచరణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉందన్నారు. భీష్మ ఏకాదశిన 24 గంటలు మంచి నీళ్లు తాగకుండా ఉంటే ఆ ఇబ్బంది తెలుస్తుందన్నారు. “నేను ఈ శాఖ మంత్రిగా రివ్యూ చేస్తే... అనేక లోపాలు తెలిశాయి. ఈ పథకం అమలుకు ఒక్కో రాష్ట్రం ఒక్కో విధంగా లక్ష కోట్ల నుంచి 30 వేల కోట్ల వరకు అడిగారు. కేరళ 46 వేల కోట్లు అడిగితే.. మన ఏపీ మాత్రం 26 కోట్లే అడిగింది. మన రాష్ట్ర వాటా కూడా గత ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల జల జీవన్ మిషన్ అమలు కాలేదు. నేను కేంద్ర పెద్దలతో మాట్లాడితే వారు కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం గురించి చెప్పారు. నాలుగు వేల కోట్లను సద్వినియోగం చేయలేక పోయింది. కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా పని చేశారు. నీరు ఎలా తెస్తారో చూడకుండా పైపులు మాత్రం వేశారు. రిజర్వాయర్‌ల ద్వారా నీటిని తీసుకోవాల్సి ఉండగా..

➤ 2వ పేజిలో..

## జమ్ముకశ్మీర్‌లో అగ్ని ప్రమాదం.. ఆరుగురి మృతి



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని కథువాలో బుధవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శివనగర్‌లోని ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో ఇల్లంతా దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో ఊపిరాడక ఆరుగురు మరణించారు. మరో ముగ్గురు అపస్మారకస్థితిలోకి వెళ్లారు. వారిని చికిత్స నిమిత్తం కథువాలోని జీఎంసీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, అగ్ని ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలు ఆర్పివేసే ప్రయత్నం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఇంటికి మంటలు అంటుకున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు.



## మిస్ ఇండియా యూఎస్‌ఏగా శాండ్రా నెయిల్

వాషింగ్టన్ : చెన్నైలో జన్మించిన ఇండియన్ అమెరికన్ టీనేజర్ కెయిట్లిన్ శాండ్రా నెయిల్ (19) మిస్ ఇండియా యూఎస్‌ఏ 2024 కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. తాను తన కమ్యూనిటీపై శాశ్వతమైన ముద్ర వేయాలనుకుంటున్నానని, మహిళా సాధికారత, అక్షరాస్యతలపై దృష్టి సారిస్తానని ఆమె చెప్పారు. వెబ్ డిజైనర్‌ను కావాలనుకుంటున్నానని, మోడలింగ్, యాక్టింగ్ కూడా చేస్తున్నానని తెలిపారు. మిస్ట్రెస్ ఇండియా యూఎస్‌ఏగా సంస్కృతి శర్మ (ఇల్లినాయిస్), మిస్ టీన్ ఇండియా యూఎస్‌ఏగా అర్షిత కట్పలియా (వాషింగ్టన్) ఎంపికయ్యారు. మిస్ ఇండియా యూఎస్‌ఏ పోటీలో ఫస్ట్ రన్నరప్‌గా నిరాలి దేసియా, సెకండ్ రన్నరప్‌గా మానిని పటేల్ నిలిచారు. మిస్ట్రెస్ ఇండియా యూఎస్‌ఏ పోటీలో ఫస్ట్ రన్నరప్‌గా సప్నా మిశ్రా, సెకండ్ రన్నరప్‌గా చిన్మయి ఆయాచిత్ నిలిచారు. టీన్ కేటగిరీలో ఫస్ట్ రన్నరప్‌గా ధ్రుతి పటేల్, సెకండ్ రన్నరప్‌గా సోనాలి శర్మ నిలిచారు. ఇండియా ఫెస్టివల్ కమిటీ న్యూజెర్సీలో నిర్వహించిన ఈ పోటీల్లో 25 రాష్ట్రాల నుంచి 47 మంది పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలో బాలుడికి జికా వైరస్

### వ్యాధి నిర్ధారణ కోసం పూణెకు బ్లడ్ శాంపిల్స్: ఆనం



**నెల్లూరు,** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జికా వైరస్ కలకలం రేపుతోంది. ఈ ఘటనపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికి జికా వైరస్ సోకినట్లు ప్రచారం జరిగింది. మంత్రి ఆదేశాలతో జికా వైరస్ అనుమానాలపై జిల్లా యంత్రాంగం స్పందించింది. 'అనారోగ్యానికి గురైన బాలుడికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. కార్పొరేట్ వైద్యం కోసం చెన్నై తరలించాం. వ్యాధి నిర్ధరణ కోసం బాలుడి బ్లడ్ శాంపిల్స్‌ను అధికారులు పుణే ల్యాబ్‌కు పంపించారు. జీజీహెచ్ వైద్యులతో పాటు వెంకటాపురం గ్రామానికి ప్రత్యేక వైద్య బృందాలు వెళ్లాయి. బాలుడి కుటుంబ సభ్యులతో పాటు, గ్రామస్థులకు వైద్యపరీక్షలు చేస్తున్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

## మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి

- 45వేల కోట్ల పనులకు కేబినేట్‌లో ఆమోదం
- త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తాం
- జులైలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఎన్నికలు
- రాజమహేంద్రవరం పర్యటనలో మంత్రి నారాయణ



**రాజమండ్రి:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం రానున్న మూడేళ్లలో పూర్తి చేస్తామని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ఏపీ రాజధాని అమరావతి పునఃనిర్మాణంపై వేగంగా అడుగులు వేస్తోంది.. ఇప్పటికే అనుమతి లభించిన 45 వేల కోట్ల రూపాయల నిర్మాణాలకి కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపి.. టెండర్లు పిలవబోతున్నామని తెలిపారు. అమరావతి మొత్తం ప్రాజెక్టు వ్యయం 62 వేల కోట్ల రూపాయలు అని వెల్లడించారు.

➤ 2వ పేజీలో..

## ఇండియాకు ట్రంప్ వార్నింగ్



**న్యూఢిల్లీ:** ఇండియాకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వార్నింగ్ ఇచ్చాడు. కాబోయే అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్.. పన్నుల అంశంలో భారత విధానాన్ని తప్పుపట్టారు. అమెరికా ఉత్పత్తులపై భారీగా దిగుమతి సుంకాన్ని భారత్ వసూల్ చేస్తున్నదని, దానికి ప్రతీకారంగా మేం కూడా ట్యాక్స్‌ను వసూల్ చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఒకవేళ భారత్ పన్ను వసూల్ చేస్తే, వాళ్లకు కూడా మేం ట్యాక్స్ వేస్తామని, ఇది ప్రతిచర్యగా ఉంటుందని, దాదాపు అన్ని అంశాల్లో భారత్ అధిక దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నదని, కానీ తామేమీ ట్యాక్స్ వసూల్ చేయడం లేదని ట్రంప్ తెలిపారు. చైనాతో జరిగిన వాణిజ్య ఒప్పందంపై ప్రశ్న వేసిన సమయంలో.. ట్రంప్ ఈ సమాధానం ఇచ్చారు. ఇండియాతో పాటు బ్రెజిల్ కూడా తమ ఉత్పత్తులపై అధిక దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నట్లు ట్రంప్ ఆరోపించారు.

2

## జేపీసీలో ప్రియాంకా గాంధీ



**న్యూఢిల్లీ,:** 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటు కాబోతున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీకి చోటు కల్పిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఏదైనా బిల్లును జేపీసీకి పంపినప్పుడు ఆ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసే జేపీసీలో ప్రతిపక్ష

2

## పరిటాల హత్య కేసులో ముద్దాయిలకు బెయిల్




**అమరావతి:** పరిటాల రవి హత్య కేసులో నిందితులకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది . ఈ కేసులో నిందితులుగా ఉన్న ఐదుగురు ముద్దాయిలకు బుధవారం నాడు హైకోర్టు బెయిల్ మంజూరు చేసి ఊరటనిచ్చింది. 18 ఏళ్ల తరువాత ముద్దాయిలకు హైకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. రవి హత్య కేసులో బెయిల్ పొందిన నిందితుల్లో పండుగ నారాయణరెడ్డి, రేఖమయ్య, బజన రంగనాయకులు, వడ్డే కొండ, ఓబిరెడ్డి ఉన్నారు. వీరంత గురువారం నాడు జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది. 2005 జనవరి 24వ తేదీన అనంతపురం జిల్లా పెనుకొండలో టీడీపీ నేత పరిటాల రవిని ప్రత్యర్థులు దారుణంగా హతమార్చారు. తుపాకీతో ఆయనను కాల్చి చంపేశారు. ఈ ఘటన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించింది.



## రూ. 22,280 కోట్ల విలువైన మాల్య, చోక్సీ ప్రాపర్టీలు సీజ్

### నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన విచారణలో భాగంగా అనేక కేసులకు సంబంధించిన ప్రాపర్టీలను సీజ్ చేసి అటాచ్ చేసింది. ఆర్థిక నేరాలకు లింకున్న ఆ ప్రాపర్టీలను స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి సీతారామన్ బదులిస్తూ.. విజయవంతంగా ఈడీ సుమారు 22,280 కోట్ల విలువైన ప్రాపర్టీలను సీజ్ చేసినట్లు చెప్పారు. దీంట్లో విజయ్ మాల్యాకు చెందిన 14,131.6 కోట్లు ఆస్తి ఉన్నట్లు తెలిపారు. ఇక నీరవ్ మోదీ కేసులో 1,052.5 కోట్ల ఆస్తుల్ని బ్యాంకులు జప్తు చేసుకున్నట్లు చెప్పారు. నేషనల్ స్పాట్ ఎక్స్‌చేంజ్ స్కామ్‌లో 17.47 కోట్లు బ్యాంకులు సీజ్ చేశాయన్నారు. ఎస్ఆర్ఎస్ గ్రూపుకు చెందిన 20.15 కోట్లు, రోజ్ వాలీ గ్రూపుకు చెందిన 19.40 కోట్లు, సూర్య ఫార్మసీకి చెందిన 185.13 కోట్లు, నౌషేరా షేక్ గ్రూపుకు చెందిన 226 కోట్లు, నాయుడు అమృతేశ్ రెడ్డికి చెందిన 12.73 కోట్ల ప్రాపర్టీలను బ్యాంకులు స్వాధీనం చేసుకున్నాయి. మోహుల్ చోక్సీకి చెందిన 2,565.90 కోట్ల విలువైన ప్రాపర్టీలను బ్యాంకులు స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

## తండ్రి ఉద్యోగం కోసం ఇద్దరు సోదరులను చంపిన చంపిన సోదరి

### మిస్టరీని ఛేదించిన పోలీసులు

**గుంటూరు:** పల్నాడు జిల్లా: నకరేకల్లు డబుల్ మర్డర్ కేసులో మిస్టరీ వీడింది. విచారణ జరిపిన పోలీసులు కేసును చేధించారు. ప్రియుడుతో కలిసి కృష్ణవేణి పక్క స్కెచ్ వేసింది. సుపారీ ఇచ్చి మరీ అన్నల హత్యలకు స్కెచ్ వేసింది. నిందితురాలు కృష్ణవేణితో పాటు ప్రియుడు దానయ్య మరో నలుగురు మైనర్లు హత్యలో పాల్గొన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కృష్ణవేణితో పాటు ప్రియుడు దానయ్య, మరో నలుగురు మైనర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. నవంబర్ 26వ తేదీన రామకృష్ణను ఇంట్లో చున్నీ బిగించి హత్య చేసి గొరంట్ల కాల్వ లో పడేశారు. అలాగే డిసెంబర్ 10న కానిస్టేబుల్ గోపి కృష్ణను ఇంట్లో చున్నీ బిగించి హత్య చేసి గుంటూరు బ్రాంచ్ కెనాల్ పడేశారు.

➤ 2వ పేజీలో..

## అంబేద్కర్ తిరిగిన ప్రాంతాలన్నీ డవలప్ చేస్తున్నాం : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:** కేంద్ర మంత్రి అమిత్ షా.. తన ప్రసంగంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవ మానించినట్లు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో బుధవారం స్పందించారు. అంబేద్కర్‌తో లింకున్న అయిదు ప్రాంతాలను తమ ప్రభుత్వం డెవలప్ చేస్తోందన్నారు. చైత్య భూమి అభివృద్ధి అంశం కొన్ని దశాబ్ధాలుగా పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. అయితే ఆ అంశాన్ని తమ ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. అక్కడికి వెళ్లి ప్రార్థన చేసినట్లు మోదీ చెప్పారు. ఢిల్లీలోని అలీపూర్ రోడ్డులో అంబేద్కర్ తన చివరి రోజుల్ని గడిపారని, ఆ ప్రాంతాన్ని కూడా డెవలప్ చేస్తున్నట్లు వెల్లడించారు. లండన్‌లో ఆయన నివసించిన ఇంటిని కూడా స్వాధీనం చేసుకుని డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్‌కు ఇచ్చే గౌరవం, మర్యాదలో లోటు లేదన్నారు. అంబేద్కర్ వల్లే తాము ఇక్కడ ఉన్నట్లు మోదీ చెప్పారు. అంబేద్కర్ విజిన్‌ను పూర్తి చేసేందుకు గత దశాబ్ధ కాలం నుంచి తమ నిర్విరామంగా కృషి చేస్తున్నామన్నారు. 25 కోట్ల మందిని పేదరికం నుంచి తొలగించామన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేశామన్నారు. స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఉజ్వల్ యోజన లాంటి తమ పథకాలన్నీ పేద, అణగారిన ప్రజల జీవితాలను మార్చినట్లు వెల్లడించారు. జాతీయ మానవ హక్కుల సంఘం చైర్‌పర్సన్ ఎంపిక నేపథ్యంలో రాహుల్ గాంధీ, ఖర్గేలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అంబేద్కర్ పేరును పదేపదే ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని, ఆ పార్టీలకు అదో ఫ్యాషన్ అయినట్లు అమిత్ షా తన రాజ్యసభ ప్రసంగంలో మంగళవారం పేర్కొన్నారు. అంబేద్కర్ పేరుకు బదులుగా దేవుడిని ప్రార్థిస్తే, వాళ్లు స్వర్గానికి వెళ్లేవారు అని షా తెలిపారు. దీన్ని విపక్షాలు తప్పుపట్టాయి. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి.

# తండ్రి ఉద్యోగం కోసం ఇద్దరు సోదరులను చంపిన చంపిన సోదరి

### మిస్టరీని ఛేదించిన పోలీసులు

**గుంటూరు,(నినాదం):** : పల్నాడు జిల్లా నకరేకల్లు డబుల్ మర్డర్ కేసులో మిస్టరీ వీడింది. విచారణ జరిపిన పోలీసులు కేసును ఛేదించారు. ప్రియుడితో కలిసి కృష్ణవేణి పక్కా స్కెచ్ వేసింది. సుపారీ ఇచ్చి మరీ అన్నల హత్యలకు స్కెచ్ వేసింది. నిందితురాలు కృష్ణవేణితో పాటు ప్రియుడు దానయ్య మరో నలుగురు మైనర్లు హత్యల్లో పాల్గొన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కృష్ణవేణితో పాటు ప్రియుడు దానయ్య, మరో నలుగురు మైనర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. నవంబర్ 26వ తేదీన రామకృష్ణను ఇంట్లో చున్నీ బిగించి హత్య చేసి గొరంట్ల కాల్వ లో పడేశారు. అలాగే డిసెంబర్ 10న కానిస్టేబుల్ గోపి కృష్ణను ఇంట్లో చున్నీ బిగించి హత్య చేసి గుంటూరు బ్రాంచ్ కెనాల్ పడేశారు. బంధాలు, బాంధవ్యాలకు నేటి సమాజంలో విలువ లేకుండా పోతోంది. డబ్బే ప్రపంచంగా లోకం మారిపోతోంది. డబ్బు, ఆస్తి కోసం ఎంత దూరం వెళ్లడానికైనా ఏ మాత్రం ఆలోచించరు. డబ్బు ఉంటే చాలు ఇంకేది అవసరం లేదు అన్నట్లు సమాజం తయారైంది. డబ్బుల కోసం, ఉద్యోగాల కోసం ఎంతటికైనా దిగజారిపోతున్నారు. తమ మార్గానికి అడ్డు వస్తున్నారంటే అది కన్న తల్లిదండ్రులైనా సరే, తోడబుట్టిన వారైనా వారిని అడ్డుతొలగించేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే ఎవరికి ఇష్టం ఉండదు. అనేక మంది ఎంతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించుకుంటూ టారు. మరికొందరికి తండ్రి వారసత్వంగా అంటే తండ్రి హఠాత్తుగా మరణిస్తే ఉద్యోగం వస్తుంది. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న తండ్రి.. సర్వీసులో ఉండి చనిపోతే కుమారులకు ఆ ఉద్యోగం వస్తుంది. అయితే తండ్రి ఉద్యోగం కోసం ఓ మహిళ చేయకూడని పని చేసి ఇప్పుడు వార్తల్లో నిలిచింది. తోడబుట్టువులు అని కూడా చూడకుండా దారుణానికి పాల్పడింది. ఆమె చేసిన దారుణం చూసి పోలీసులే అవాక్కయ్యారు. ఆ తరువాత మృతదేహాలను కాల్వల్లో పడేసింది. కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో నకిరేకల్‌కు చెందిన పోలరాజు మృతి చెందారు. పోలరాజు ఉద్యోగం కోసం కుమార్తె కృష్ణవేణి మర్డర్ స్కెచ్ వేసింది. అన్న గోపి, తమ్ముడు రామకృష్ణను హత్య చేసి మృతదేహాలను గుంటూరు బ్రాంచ్ కెనాల్, గొరంట్ల మేజర్ కాలువలో పడేసింది. ఆ తరువాత పోలీసులకు లొంగిపోయింది. ఆస్తి కోసం తోడబుట్టిన వారిని దారుణంగా హత్య చేసి కాలువలో పడేసిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నకిరేకల్లుకు చెందిన పోలరాజు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ప్రభుత్వ ఉద్యోగం కోసం కూతురు కృష్ణవేణి ఘాతుకానికి పాల్పడింది. తన తండ్రి ఉద్యోగం తనకు కావాలనే ఉద్దేశంతో తన తోబుట్టువులైన గోపి, రామకృష్ణలను దారుణంగా చంపేసి మృతదేహాలను కాలువల్లో పడేసింది. గోపి.. బొల్లాపల్లి స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. రామకృష్ణ నిరుద్యోగి. అయితే వీరిద్దరికి తండ్రి ఉద్యోగం రాకుండా.. తనకే రావాలన్న ఉద్దేశంతో ఇద్దరిని చంపేసి గుంటూరు బ్రాంచ్ కెనాల్‌లో ఒకరిని, గోరంట్ల మేజర్ కాలువలో మరొకరిని పడేసింది. వారం రోజుల క్రితం ముప్పాళ్ల బ్రాంచ్ కెనాల్ వద్ద గుర్తుతెలియని మృతదేహం లభించిన నేపథ్యంలో ఆ మృతదేహం ఇద్దరు సోదరులలో ఒకరిదిగా పోలీసులు అనుమానించారు సోదరి మర్డర్ స్కెచ్ బయటపడింది. ఈ ఘటనకు పాల్పడిన కృష్ణవేణి పోలీసుల ఎదుట లొంగిపోయి చేసిన నేరాన్ని పోలీసులకు వివరించింది. అయితే తండ్రి ఉద్యోగం కోసం ఇద్దరు సోదరులను సోదరి ఇంత కిరాతకంగా చంపేయడం నకిరేకల్ వాసులను తీవ్రంగా కలిచివేసింది.

# కాంగ్రెస్ కార్యకర్తల అత్యుత్సాహం

**ఆగిన పెళ్లి... పెళ్లి కూతురు తల్లికి గుండెపోటు**

**మళ్లీ చర్చల ద్వారా జరిగిన పెళ్లి**

**గుంటూరు,(నినాదం):** : కాంగ్రెస్ కార్యకర్తల అత్యుత్సాహంతో ఓ యువ ఐపీఎస్ వివాహం పెళ్లిపీటలపై ఆగిపోయింది. దీంతో పెళ్లికుమార్తె తల్లికి గుండెపోటు వచ్చింది. పెళ్లి కొడుకు ఇంటిముందు పెళ్లికూతురు బంధువులు ఆందోళన చేయగా.. చివరకు ఐపీఎస్ పెళ్లికి అంగీకరించాడు. గుంటూరు నగరానికి చెందిన ఐపీఎస్ అధికారితో తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కుమార్తెతో పెళ్లి నిశ్చయించారు. దీంతో డిసెంబర్ 17న సాయంత్రం గుంటూరులోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పెళ్లికి ఏర్పాట్లు చేశారు. అయితే ఈ పెళ్లి వేడుకకు తెలంగాణ నుంచి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు గుంటూరుకు తరలివచ్చారు. ఆ క్రమంలో పెళ్లి కుమారుడు ఇంటి నుంచి కాంగ్రెస్ జెండాలతో భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లేందుకు నాయకులు ప్రయత్నించారు. ఆ ప్రయత్నం మంచిది కాదని పార్టీ కేడర్‌ను ఐపీఎస్ బంధువులు వారించారు. అందుకు వధువు తరపు బంధువులు ససేమిరా అన్నారు. ఈ నేపథ్యంలో వరుడు ఐపీఎస్ అధికారి కావడంతో.. పార్టీ జెండాలు మంచిది కాదంటూ.. పెళ్లి కుమార్తె బంధువులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కానీ వధువు బంధువులు అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో యువ ఐపీఎస్ అధికారి ఆగ్రహం కట్టలు తెంచుకొంది. ఈ పెళ్లి చేసుకొనేందుకు ఐపీఎస్ అధికారి నిరాకరించాడు. ఈ విషయం తెలిసి.. పెళ్లి కుమార్తె తల్లికి తీవ్ర గుండెపోటు వచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కేడర్.. ఐపీఎస్ అధికారి నివాసం వద్ద ఆందోళన చేపట్టింది. ఈ ఆందోళనపై సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఐపీఎస్ అధికారిని వివాహానికి ఒప్పించేందుకు.. చర్చి పెద్దలు, పాస్టర్లు చర్యలు చేపట్టారు. గత అర్ధరాత్రి 12.00 గంటల నుంచి బుధవారం ఉదయం 7.00 గంటల వరకు చర్చలు జరిగాయి. చివరకు ఈ చర్చలు ఫలప్రదమయ్యాయి. బుధవారం.. అంటే ఈ రోజు సాయంత్రం.. అదే వివాహ వేదికగా పెళ్లి ముహూర్తం ఇరు వర్గాల పెద్దలు కలిసి నిశ్చయించారు. ఈ ఐపీఎస్ అధికారి గుజరాత్ కేడర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అదీకాక.. జిల్లాలో సదరు కాంగ్రెస్ నాయకుడికి భారీగా కేడర్ ఉంది. దీంతో తమ నాయకుడు కుమార్తె వేడుకకు వారంతా గుంటూరు తరలి వచ్చారు.

## ప్రముఖ రచయిత పెనుగొండకు అరుదైన గౌరవం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు



**గుంటూరు,(నినాదం):** : ప్రముఖ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది. 'దీపిక అభ్యుదయ వ్యాస సంపుటి'కిగాను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. పెనుగొండ లక్ష్మీనారాయణ గుంటూరులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించి, 2023లో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్తగా గుర్తింపు పొందారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా 21 భాషలకు గాను కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను బుధవారం సాహిత్య అకాడమీ ప్రకటించింది. వీటిలో ఎనిమిది కవితలు, మూడు నవలలు, రెండు లఘు కథలు, మూడు వ్యాస సంపుటిలు, మూడు సాహిత్య విమర్శకు సంబంధించిన పుస్తకాలు ఉండగా..నాటక, పరిశోధన అంశాలకు సంబంధించి ఒక్కో పుస్తకం ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపికయ్యాయి. బెంగాలీ, డోగ్రి, ఉర్దూ భాషలకు తర్వాతి దశలో అవార్డులు ప్రకటించనున్నారు. మొత్తం 21 భారతీయ భాషల్లో సాహిత్య రంగంలో సుప్రసిద్ధమైన వ్యక్తులు జ్యూరీ మెంబర్లుగా వ్యవహరించి పలు పుస్తకాలను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు సిఫారసు చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ అధ్యక్షతన బుధవారం సమావేశమైన సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఈ పురస్కారానికి ఎంపికైన పుస్తకాల పేర్లను ప్రకటించింది. విజేతలకు వచ్చే ఏడాది మార్చి 8న దిల్లీలో పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డు కింద రూ.లక్ష నగదుతో పాటు శాలువాతో సన్మానిస్తారు. తెలుగు భాషకు సంబంధించి ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, కె.శ్రీనివాస్, జేఎస్ మూర్తి (విహారి) జ్యూరీలుగా వ్యవహరించారు. తెలుగు నుంచి మొత్తం 14 పుస్తకాలను జ్యూరీ సిఫారసు చేయగా.. పెనుగొండ లక్ష్మీనారాయణ రచించిన 'దీపిక' అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటి అవార్డుకు ఎంపికైంది.

## జల జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికీ మంచినీరు

వాటిపై దృష్టి పెట్టలేదు" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు నాయకత్వంలో ఈ నీటి సరఫరాపై దృష్టి పెట్టామన్నారు. సీఆర్ పాటిల్ దగ్గర కూడా మన రాష్ట్రానికి రూ.76 కోట్లు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఆ ప్రాజెక్టు వివరాలు మొత్తం నివేదిక సిద్ధం చేసి జలశక్తి మంత్రికి అందజేయనున్నట్లు చెప్పారు. "పని చేయాలనే తపన ఉన్న అధికారులు మన రాష్ట్రంలో ఉన్నారు. నేను ఎక్కడకి వెళ్లినా పైపులు వేశారు.. నీళ్లు రావడం లేదని ఫిర్యాదులు చేశారు. గత ప్రభుత్వం 70.40 లక్షల గృహాలకు ఇచ్చినట్లు చెప్పారు. దీనిపై పల్స్ సర్వే చేస్తే 55.30 లక్షల మందికి మాత్రమే నీటి కుళాయిలు పెట్టినట్లు తేలిందన్నారు. ప్రతి జిల్లాలో నీటి సరఫరాకు ఉన్న ఇబ్బందులు, వనరులు తెలుసుకునేందుకు ఈ వర్కు షాపు ఏర్పాటు చేశాం. మోడీ కలలను సాకారం చేసేలా ప్రతి ఇంటికి మంచి నీరు అందించాలి. ప్రతి వ్యక్తికి 55 లీటర్లు ఇచ్చేలా జల జీవన్ మిషన్ ద్వారా పనులు చేయండి. మానవతా దృక్పథంతో అందరూ కలిసి పనిచేయాలి. పైపు లైన్లు డిజైన్‌లు కూడా గందరగోళంగా ఉన్నాయి. గొయ్యి తవ్వి పైప్ లైన్ వేయడం తప్పు.. నీటి సరఫరాపై గత పాలకులు దృష్టి పెట్టలేదు. వీటికి శాశ్వతమైన పరిష్కారం చూడాలి... తాగునీటిని అందించాలి" అని అన్నారు.

## పంజాబీ రైతుల రైల్ రోకో




**చండీఘడ్:** పంజాబీ రైతులు రైల్ రోకో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఛలో ఢిల్లీ ప్రయత్నం విఫలం కావడంతో.. ఆ రైతులు ఇప్పుడు రైళ్లను ఆపేస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు రైళ్లను నిలిపివేశారు. రాష్ట్రంలోని అనేక మార్గాల్లో మూడు గంటల పాటు రైల్ రోకో నిర్వహించారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. సంయుక్త కిసాన్ మోర్చాతో పాటు కిసాన్ మజ్దూర్ మోర్చాలు రైల్ రోకో నినాదాన్ని ఇచ్చాయి. రైల్వే ట్రాకులపై రైతులు బైఠాయించినట్లు కిసాన్ మజ్దూర్ మోర్చా నేత సర్వాన్ సింగ్ పందేర్ తెలిపారు. ఢిల్లీ మార్చును అడ్డుకోవడంతో ఫిబ్రవరి 13వ తేదీ నుంచి శంభూ, కన్నౌరి బోర్డర్ల మధ్య రైతులు ధర్నా చేపడుతున్న విషయం తెలిసిందే. కన్నౌరు బోర్డర్ పాయింట్ వద్ద పంజాబీ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ దీక్ష చేపడుతున్నారు. పంటలకు ఎంఎస్పీ ఇవ్వాలని కేంద్రాన్ని రైతులు డిమాండ్ చేస్తున్నారు. 101 మంది రైతులు డిసెంబర్ 6,8, 14వ తేదీల్లో ఢిల్లీలో ప్రవేశించేందుకు ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నాలను హర్యానా భద్రతా దళాలు అడ్డుకున్నాయి. పంటలకు ఎంఎస్పీతో పాటు రుణమాఫీ, పెన్షన్, విద్యుత్తు ధరల తగ్గింపు, పోలీసు కేసులు ఎత్తివేత లాంటి డిమాండ్లపై రైతులు పోరాడుతున్నారు.

## కేంద్ర మంత్రి ప్రయాణిస్తున్న విమానం దారి మళ్లింపు

**అమరావతి,(నినాదం):** : కేంద్ర రక్షణ సహాయ మంత్రి సంజయ్‌సేథ్ ప్రయాణిస్తున్న విమానానికి వాతావరణం అనుకూలించకపోవడంతో ముందు జాగ్రత్తగా విమానాన్ని హైదరాబాద్‌కు దారి మళ్లించారు. నౌకాదళం హైడ్రో గ్రాఫిక్ సర్వేల కోసం ఉద్దేశించిన ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను విశాఖ నావెల్ డాక్ యార్డ్‌లో ఉదయం జరగనున్న కార్యక్రమానికి జాతికి అంకితం చేసే కార్యక్రమానికి ఆయన విమానాశ్రయంలో బయలు దేరారు. విమానంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో విమానాన్ని దారి మళ్లించడంతో కార్యక్రమాన్ని మధ్యాహ్నానికి వాయిదా వేశారు. కోల్?కత్తాలోని జీఆర్ఎస్ఈలో దేశీయంగా 80 శాతం పరికరాలతో ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక నిర్మాణం జరిగింది. 110 మీటర్ల పొడవు, 3800 టన్నుల బరువైన ఈ నౌకను రెండు ఇంజిన్లతో రూపకల్పన చేశారు. అత్యాధునిక హైడ్రో గ్రాఫిక్, ఓషనో గ్రాఫిక్ సర్వే పరికరాలతో ఈ నిర్దేశక్?ను తీర్చిదిద్దారు. హైడ్రోగ్రాఫిక్ సర్వేలకు సంబంధించిన రెండో నౌక ఇదే కావడం గమనార్హం. గతంలో 32 ఏళ్ల పాటు భారత నౌకాదళంలో సేవలందించి 2014లో వీడ్కోలు తీసుకున్న నిర్దేశక్ స్థానంలో ఈ కొత్త నౌక రూపుదిద్దుకుంది. 25 రోజుల పాటు నిరంతరాయంగా 18 నాట్ల గరిష్ట వేగంతో ప్రయాణించడం ఈ నౌక ప్రత్యేకత అని నౌక అధికారులు తెలిపారు.

## భవానీపై ఒక్క గీత పడిన ఊరుకోను

### ఇంజినీరింగ్ అధికారుల పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం

**అమరావతి,(నినాదం):** : భవానీ దీక్షల విరమణ నేపథ్యంలో జరుగుతోన్న ఏర్పాట్లలో భాగంగా ఇంజనీరింగ్ విభాగం అధికారుల పనితీరుపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీ షా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్క భవానీకి గీత బడిన ఊరుకోనంటూ ఇంజనీరింగ్ విభాగం అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖ అధికారులకు కీలక సూచనలు చేశారు. భవానీ దీక్ష విరమణ నేపథ్యంలో ఏర్పాట్లను ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం ఉదయం పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భవానీలు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఉండేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కాలినడకన వచ్చే భవానీలకు హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేశామని వివరించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేశామన్నారు. వారి కోసం ప్రత్యేకంగా వాష్ రూమ్స్‌తోపాటు టాయిలెట్స్ సైతం సిద్ధం చేశామన్నారు. భవానీ భక్తుల కోసం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా ఎంత మంది భవానీలు వస్తున్నారో ముందుగానే తెలుసుకో వచ్చునని నగర పోలీస్ కమిషనర్ సీపీ రాజశేఖర బాబు వెల్లడించారు. డ్రోన్స్ ద్వారా పూర్తిగా మానిటరింగ్ చేస్తున్నామన్నారు. భవానీల దీక్ష విరమణ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 3 వేల మంది పోలీసులను బందోబస్తునకు వస్తున్నారని వివరించారు. ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే భవానీ దీక్ష విరమణ కార్యక్రమాలు.. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని చెప్పారు. ఇప్పటికే శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయ అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారని తెలిపారు. అలాగే పోలీసులు, వీఎంసీ, ఆలయ అధికారులతోపాటు జిల్లా కలెక్టర్ అందరం భవానీ దీక్ష విరమణల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు. అయితే వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే విధంగా అన్న వితరణకు సంబంధించిన ఏర్పాట్లను సైతం దగ్గరుండి పరిశీలిస్తున్నామని చెప్పారు.

## జేపీసీలో ప్రియాంకా గాంధీ

ఎంపీలకు కూడా చోటు కల్పిస్తారు. అయితే తమ పార్టీ తరపున ఎవరిని జేపీసీలో సభ్యులుగా చేర్చాలనే విషయంలో ప్రతిపక్ష పార్టీలే తుది నిర్ణయం తీసుకుంటాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ.. ప్రియాంకాగాంధీ వాద్రాను వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ఏర్పాటు కాబోయే జేపీసీలో సభ్యురాలిగా చేరుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రియాంకాగాంధీతోపాటు మనీష్ తివారి, సుఖ్‌దేవ్ భగత్, రణ్‌దీప్ సుర్జేవాలాకు కూడా జేపీసీలో చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది. దేశమంతటా ఒకే దఫా ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఒక బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం బిల్లుపై సమగ్ర అధ్యయనం కోసం జేపీసీకి పంపాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై లోక్‌సభ ఓటింగ్ నిర్వహించి జేపీసీకి పంపాలని నిర్ణయించారు.

## హోంగార్డులకు హైకోర్టు బాసట

**అమరావతి,(నినాదం):** హోంగార్డులకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. కానిస్టేబుళ్ల భర్తీలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించాలని హైకోర్టు తెలిపింది. ఈమేరకు స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆరు వారాల్లో ప్రత్యేక మెరిట్ జాబితా తయారీ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.

## డమ్మీ తుపాకీతో బెదిరించి నగల చోరీ వెంటనే పట్టుకున్న పోలీసులు

**కాకినాడ,(నినాదం):** :జిల్లా కేంద్రమైన కాకినాడలో పట్టపగలు ఓ దొంగ హల్‌చల్ చేశాడు. నగరంలోని ఓ బంగారం షోరూమ్‌లోకి చొరబడిన దొంగ తుపాకీతో ఉద్యోగిని బెదిరించి ఆభరణాలు దోచుకెళ్లాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి అటవీశాఖ కార్యాలయం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దొంగ వద్ద నుంచి తుపాకీతోపాటు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి వద్ద ఉన్న తుపాకీ డమ్మీదని పోలీసులు తేల్చారు. దొంగను కాకినాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

## నేషనల్ బేస్ బాల్ పోటీలకు అరవింద్ ఎంపిక

**కడప,(నినాదం):** : నేషనల్ బేస్ బాల్ పోటీలకు రైల్వేకోడూరు ఎస్‌వి.జూనియర్ కళాశాల విద్యార్థి మోసిన అరవింద్ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఎస్ ఎన్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 14 వ తేదీ నుండి 17 వ వరకు గుంటూరు జిల్లా నరసరావుపేట లో జరిగిన స్టేట్ లెవెల్ 68వ ఇంటర్ డిస్టిక్ట్ బేస్ బాల్ పోటీలలో ఎస్ వి జూనియర్ కళాశాలకు చెందిన మోసిన అరవింద్ అనే విద్యార్థి ప్రతిభ కనబరిచి 2025 జనవరి 13,14 తేదీలలో మహారాష్ట్ర లో జరిగే నేషనల్ లెవల్ బేస్ బాల్ పోటీలలో పాల్గంటారని తెలిపారు. నేషనల్ ఫెస్టివల్ కు ఎంపికైన విద్యార్థిని ప్రిన్సిపల్ ఎస్ ఎన్ శ్రీనివాసులు, డైరెక్టర్ వసుంధర, పి ఈ టి పుల్లారావు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందనలు తెలిపారు.

## శశిధర్‌కు నైపుణ్యాభివృద్ధి శాఖ బాధ్యతలు

**అమరావతి:** పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌కు నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి బాధ్యతలను కూడా అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల కలెక్టర్ల సదస్సులో నైపుణ్యాభివృద్ధిశాఖ కూడా విద్యాశాఖలో భాగంగా ఉండాలని సీఎం చంద్రబాబునాయుడు సూచించడంతో ఈ మేరకు మార్పులు చేశారు.

## 8, 9 తేదీల్లో డిజిటల్ టెక్నాలజీ సదస్సు

విశాఖపట్నం, : విశాఖలో జనవరి 8, 9 తేదీ ల్లో ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సు నిర్వహించనున్నట్లు ఏపీ డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ లీడర్‌షిప్ ఫోరం కన్వీనర్ శ్రీధర్ కొసరాజు తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ఏడు రంగాల్లో ఐటీ ఎలా అభివృద్ధి చెందుతున్న దీ, డీప్ టెక్నాలజీ ప్రాముఖ్యత, స్టార్టపలు వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చ ఉంటుందన్నారు. ఐటీ మంత్రి నారా లోకేశ్, ఎంఎస్ఎంఈల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర ఐటీ సెక్రటరీ వంటి ప్రముఖులు వస్తారన్నారు.

## జగన్ పరువు నష్టం పిటిషన్‌పై విచారణ వాయిదా

**అమరావతి,:** మంత్రి పొంగూరు నారాయణ తనపై వేసిన పరువునష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ మాజీ సీఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి 9కి వాయి దా వేసింది. బుధవారం ఈ వ్యాజ్యం విచారణకురాగా నారాయణ తరఫున న్యాయవాది గింజుపల్లి సుబ్బారావు వాదనలు వినిపించారు. కౌంటర్ వేసేందుకు మరింత సమయం ఇవ్వాలని, పిటిషనర్, సాక్షి పత్రికకు సంబంధాలు ఉన్నాయని నిరూపించేందుకు ఆధారాలను కోర్టు ముందు ఉంచుతామని తెలిపారు. జగన్ తరఫు న్యాయవాది ఇంకొల్లు వెంకటేశ్వర్లు వాదనలు వినిపిస్తూ.. తమ వ్యాజ్యంపై అత్యవసరంగా విచారించాలని కోరారు. వివరాలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ విచారణను జనవరి 9కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

# అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ చేపట్టండి

**మాజీ సీఎం జగన్ ముడుపుల విషయాన్ని కూడా నిగ్గుతేల్చండి.. రాజ్‌భవన్ యాత్రలో వైసీపీ నేత వైఎస్ షర్మిల**



**అమరావతి,(నినాదం):** : ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ వ్యవహారంపై వెంటనే జేపీసీ ఏర్పాటు చేసి విచారణ జరపాలని మోదీ ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలాగే గౌతమ్ అదానీ వద్ద వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ముడుపులు తీసుకున్న వ్యవహారంలో ఏసీబీ రంగంలోకి దింపి విచారణ చేపట్టేలా ఆదేశించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలో గౌతమ్ అదానీపై చర్యలు తీసుకోవాలంటూ ఏఐసీసీ పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్ యాత్ర చేపట్టారు. అయితే ఈ యాత్రను నగర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. అదానీ, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మధ్య ముడుపుల వ్యవహారంపై నిజానిజాలు నిగ్గు తేల్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. స్వయంగా ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌కి అదానీ గ్రూప్ రూ.1,750 కోట్లు లంచం ఇచ్చారని అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ నివేదిక ఇస్తే.. కేంద్రంలో మోడీ కానీ.. రాష్ట్రంలో చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదంటూ వైఎస్ షర్మిల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ సైతం జరిపించడం లేదన్నారు. అదానీ మీద ఈగ కూడా వాలనివ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ప్రపంచం ముంగిట దేశం పరువు, ఖ్యాతిని అదానీ తీస్తే.. ఆయన వద్ద లంచాలు తీసుకొని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరువు తీశారని మండిపడ్డారు. స్వలాభం కోసం విద్యుత్‌ను అధిక ధరకు కొనుగోలు చేసి.. జనం నెత్తిన రూ.1.50 లక్షల కోట్ల భారం వేశారని ఆరోపించారు. ఇదో పెద్ద కుంభకోణమంటూ గతంలో తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆరోపణలు చేసిందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రధాని మోదీకి, అదానీకి భయపడి టీడీపీ మౌనం పాటిస్తోంద న్నారు. లంచం ఆరోపణలు వెల్లువె త్తినా.. గౌతమ్ అదానీ వ్యవహారంలో కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవ డం లేదు. అందుకు నిరసనగా ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం చేపట్టాలని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణు లకు ఏఐసీసీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సారథ్యంలో జరిగిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇక పక్క రాష్ట్రం తెలంగాణలో సైతం ఛలో రాజ్ భవన్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు సైతం హాజరయ్యారు.

# మూడేళ్లలో అమరావతి నిర్మానం పూర్తి

రాజమండ్రిలో పర్యటనలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి.. వచ్చే ఏడాది జులైలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. గత ఆరు నెలలుగా రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పరిపాలన గాడిలో పెట్టామని అన్నారు. రాజధాని అమరావతిలో రానున్న మూడేళ్లలో ఐదు ఐకానిక్ టవర్లు.. 250 మీటర్ల ఎత్తులో అసెంబ్లీ భవనం.. హైకోర్టు సహా.. అధికారుల నివాసాలు.. ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. ఇక, నగర పాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసి నిర్వహించనున్న ఫిల్లింగ్ స్టేషన్ ఇతర కార్పొరేషన్లకుస్ఫూర్తిదాయకమని అన్నారు మంత్రి నారాయణ.. రాజమహేంద్రవరంలో నూతనంగా ప్రారంభించుకున్న పెట్రోల్ బంకును స్ఫూర్తిదాయంగా తీసుకొని.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీ పరిధిలో పెట్రోల్ బంకులు ఏర్పాటు కార్యాచరణ ప్రణాళికలు ఏర్పాటు చేయటం జరుగుతుంది. గత ప్రభుత్వం టాక్స్ లను ఎన్నోసార్లు పెంచారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు సంబంధించి వినియోగిస్తున్న వాహనాల ఆయిల్స్ ప్రతి నెలా రూ.25.54 లక్షలు ఖర్చు చేస్తున్నాం. ఆర్ఎమ్సి ద్వారా ఐఒసిఎల్ సౌజన్యంతో పెట్రోల్ బంకు ఏర్పాటు వలన ఖర్చు ఆదా అవుతుం ది. ఈ పెట్రోల్ బంకు నిర్మాణా నికి నగరపాలక సంస్థ అందుకు అవసరమయ్యే స్థలాన్ని అందించింది. ఈ బంక్ ఏర్పాటు ద్వారా రోజుకు రు.3 లక్ష రూపాయలు టర్నోవర్ జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ వెల్లడించారు.

# హెూంగార్డులకు పచ్చజెండా..

- **నెరవేరనున్న కానిస్టేబుల్ కల.. తొలగిన న్యాయపరమైన చిక్కులు**
- **ప్రారంభమైన హాల్ టికెట్ల జారీ.. 30 నుంచి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు**
- **6,100 పోస్టుల భర్తీకి రెడీ.. ఐదేళ్లలో ఒక్క ఉద్యోగమూ ఇవ్వని జగన్**

**అమరావతి(నినాదం):** ,: పోలీసు విభాగంలో పనిచేస్తున్న హెూంగార్డుల కానిస్టేబుల్ కల హైకోర్టు తీర్పుతో నెరవేరబోతోంది. కానిస్టేబుల్ పోస్టుల నియామకంలో హెూంగార్డుల రిజర్వేషన్ సమస్యకు బుధవారం హైకోర్టు తీర్పుతో పరిష్కారం లభించింది. దీంతో ఏడాదిన్నరకు పైగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను వడివడిగా ముందుకు తీసుకెళ్లేందుకు పోలీసు రిక్రూట్‌మెంటు బోర్డు సిద్ధమైంది. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు. దీంతో నిరుద్యోగుల్లో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీనిని గమనించిన ప్రభుత్వం 2022, నవంబరు చివరి వారంలో 6,100 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆన్‌లైన్ ద్వారా 4.58లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి 2023, జనవరి చివరి వారంలో ప్రిలిమ్స్ నిర్వహించి 95,208 మంది అర్హత సాధించినట్లు బోర్డు ప్రకటించింది. తొలి దశలో ప్రాథమిక రాతపరీక్ష పూర్తయ్యాక రెండో దశలో దేహధారుఢ్య (పీఈటీ), శారీరక సామర్థ్య పరీక్షలు (పీఎంటీ) నిర్వహించాల్సి ఉంది. ఈ పరీక్షలు మార్చి 13నుంచి 20 దాకా నిర్వహిస్తామని హాల్‌టికెట్లు జారీ చేసింది. అదే సమయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో ఈ పరీక్షలను వాయిదా వేశారు. ఆ ఎన్నికల తర్వాత ప్రక్రియ కొనసాగాల్సి ఉన్నప్పటికీ.. జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు.

ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు

ఓవైపు కోర్టు తీర్పుకోసం ఎదురు చూస్తూనే మరోవైపు అర్హులైన 95,208 మందికి దేహదారుఢ్య, శారీరక సామర్థ్య పరీక్షలకు నియామక బోర్డు రెండోదశ దరఖాస్తులు ఆహ్వానించింది. వారికి బుధవారం మధ్యాహ్నం 3గంటల నుంచి హాల్‌టికెట్లు జారీ చేస్తున్నారు. ఈ నెల 29వరకు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంది. 30 నుంచి ఫిబ్రవరి 1 వరకు 13 ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో రెండోదశ పరీక్షలు నిర్వహించనున్నారు. అర్హత సాధించిన వారికి తుది విడత రాత పరీక్ష నిర్వహించి ఎంపికైన 6,100 మందిని ఉద్యోగాల్లో నియమిస్తారు.

## శ్రీశైలం మల్లన్న ఆలయానికి రూ. 5.96 కోట్లు ఆదాయం



**అమరావతి,(నినాదం):** : నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఉభయ ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో లెక్కింపు నిర్వహించగా రూ.5,96,92,376 కోట్లు ఆదాయం (%=వజవఅబవ%) వచ్చిందని ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ ఆదాయాన్ని గత 26 రోజులులో కానుకల రూపంలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ఉభయ ఆలయాలు, పరివార దేవాలయాల హుండీలో వేశారని వివరించారు. ఈ హుండీ లెక్కింపులో నగదుతో పాటు 232 . 400 మిల్లి గ్రాముల బంగారం , 7 కేజీల 850 గ్రాములు వెండిని భక్తులు కానుకగా వేశారని తెలిపారు. యూఎస్ఏ డాలర్లు 558, సౌదీఅరేబియా రియాల్స్ 3, ఓమన్ బైసా 200, కువైట్ దినార్ 12, కత్తారు రియాల్స్ 4, సింగపూర్ డాలర్లు 7 వచ్చాయని తెలిపారు. ఆస్ట్రేలియా డాలర్లు 60, కెనడా డాలర్లు 35, హాంకాంగ్ డాలర్లు 10, యూకే ఫౌండ్స్ 5, ఈరోస్ 115, కెన్యా షిల్లింగ్స్ 50, ఫిలిపిన్స్ పిసో 20, యూఏఈ దిర్హమ్స్ 15, జాంబియా క్వచ 20, జపాన్‌యన్స్ 1000 మొదలైన వివిధ దేశాల విదేశీ కరెన్సీ ఈ హుండీ లెక్కింపులో లభించాయని వెల్లడించారు.




# జమిలితో పాటు.. మరిన్ని సంస్కరణలు ఆవశ్యం !

సంపాదకీయం

రాజకీయ సంస్కరణల విషయంలో అన్ని పార్టీలదీ ఒకటే దారి. తమకు అనుకూలంగా చట్టాలను మార్చు కుంటున్నారు. అన్నీ ఒకే తాను ముక్కలు గనక వాటి గురించి అంతా తలూపుతున్నారు. ఇప్పుడు జమిలి ఎన్నికల విషయంలో రాజీపడ్డట్లు కనిపించినా అందరికీ అవసరమే. కాకపోతే తరచూ ఎన్నికలను రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు, అధికారం పొందేందుకు మాత్రమే వాటి తాపత్రయం తప్ప..ప్రజలపై ప్రేమతో కాదు. ఇకపోతే జమిలితో పాటు అనేక సంస్కరణలు తేవాల్సి ఉంది. ప్రధానంగా రాజ్యాంగం,దేశంపై అవగాహన లేని క్రిమినల్ చరిత్ర ఉన్నవారు కూడా రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారు. వీరిని ఎన్నికలకు దూరం పెట్టగలగాలి. చదువు సంధ్యలు లేకుండా ఏకంగా పార్లమెంటులో అడుగుపెడుతున్నారు. అలాగే ఒకటికి మించి రెండుమూడు చోట్ల పోటీ చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలి. ఎందుకంటే కనీసం మూడుచోట్ల లేదా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీంతో గెలిచాక ఒకటి వదులుకున్నా, దాని ఖర్చు ప్రజలపై పడుతోంది. ఇలా పోటీ చేసి, రాజీనామా చేస్తే ఆ ఖర్చును వ్యక్తి లేదా, పార్టీ భరించేలా నిబంధన పెట్టాలి. లేదా అలాంటి వెసలుబాటు లేకుండా చేయాలి. మరో విషయం ఏమంటే ఎమ్మెల్యేలు,ఎంపిల జీత భత్యాలు, పెన్షన్లను రద్దు చేయాలి. వారికి ఇచ్చే భత్యాలు కూడా లెక్కకు మించి ఉంటున్నాయి. ఈ జమిలి ఎన్నికల సంస్కరణలోనే వీటిని చేర్చాలి. అప్పుడే రాజకీయ సంస్కరణకు అర్థం ఉంటుది. జమిలి ఎన్నికల ద్వారా తరచూ ఎన్నికలు జరిగే అవకాశం ఉండదు. కనక దేశాభివృద్ధికి దోహద పడుతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అభిప్రాయపడ్డారు. ఇది ముమ్మాటికీ నిజం. తరచూ ఎన్నికల వల్ల ఖజానా గుల్ల కావడంతో పాటు, ప్రజలను సమస్యల నుంచి తప్పిస్తున్నారు. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల ప్రక్రియ సరళతరం కానుంది. ఓ రకంగా చెప్పాలంటే అది అభివృద్ధికి మరింత ఊతమిస్తుంది. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుంది. ఏటా ఓట్ల కోసం వచ్చే నేతలతో ఓటర్లు విసిగిపోయారు. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు తప్ప..తమ హయాంలో జరిగిన అవినీతి గురించి మాట్లాడడం లేదు. అందుకే ప్రజలు తరచూ అటువంటి పరిస్థితి కోరుకోవడం లేదు. జమిలి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తరుణంలో ఇంకా అనేక ప్రతిపాదనలను జోడిరచి రాజ్యాంగ సవరణకు పూనుకో వాలి. సమిలి కార్యరూపం దాలిస్తే..ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ఏటా పోలింగ్ బూత్‌లకు వెళ్లాల్సిన పని ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతమున్న జీడీపీకి అదనంగా మరో 1.5శాతం పెరుగుతుంది. ఒకవేళ ఇదే జరిగితే జీడీపీ 10శాతం పెరగడానికి ఎక్కువ సమయం పట్టదు. దాంతో ప్రపంచంలోనే మూడు, నాలుగో ఆర్థిక శక్తిగా మన దేశం నిలుస్తుంది. ఓట్లు అడగాల్సి వస్తే.. అభివృద్ధికి సంబంధించిన హామీలు ఎందుకు అమలు చేయడంలేదు అన్న ప్రశ్నకు ప్రజలకు సమాధానం ఇవ్వాలి. అయితే జమిలి ఒక్కటే పరిష్కారం కాదు. తరచూ ఎన్నికల నిరోధంతో పాటు, రాజకీయ పార్టీల పెత్తనానికి కళ్లెం వేయగలిగేలా చూడాలి. ప్రజాధనం వృధాను అరికట్టగలగాలి. ఈ క్రమంలో దేశంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న చర్చకు తెరపడిరది. ఎట్టకేలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా ఒకే దేశం – ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అంతకుముందు ఈ రెండు బిల్లులకు డిసెంబర్ 12న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ఈ బిల్లును డిసెంబర్ 17న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లు అమలయ్యాక ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే ఆ పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు చాలా మందిలో మెదులుతోన్న ప్రశ్న.రాష్ట్రంలో ప్రభుత్వం పడిపోయిన తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎలా పని చేస్తుందనేది ఆ ప్రశ్నలలో ఒకటి. ఈ బిల్లు అమలు తర్వాత ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే, ఏం చేయాలి అన్న విషయాన్ని చర్చించాలి. అయితే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులో అనేక రకాల నిబంధనలు రూపొందించారు. అవిశ్వాస తీర్మానం వల్లనో, లేదా మరేదైనా కారణంతోనో ప్రభుత్వం పడిపోతే.. అలాంటి పరిస్థితుల్లో ఏం చేస్తారనే నిబంధన కూడా ఇందులో ప్రస్తావించారు. ఈ నిబంధన ప్రకారం, ఆ సమయంలో ఆ రాష్ట్రంలో మళ్లీ మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. కొత్త అసెంబ్లీ పదవీ కాలం వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే ఉంటుంది. అంతే కాకుండా ఎన్నికల నిర్వహణకు ముందు అవసరమైన అన్ని అవసరాలను పూర్తి చేయాలని కూడా ఎన్నికల కమిషన్‌ను బిల్లులో ఆదేశించింది. ఈవీఎంలు, వీవీప్యాట్‌ల కోసం ఎన్నికల సంఘం కూడా ముందస్తుగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని బిల్లులో వివరంగా తెలిపింది. బిల్లులో తెలిపిన నిబంధన ప్రకారం, లోక్‌సభ లేదా అసెంబ్లీని మధ్యలోనే రద్దు చేయాల్సి వస్తే, మిగిలిన కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. బిల్లులో ఆర్టికల్ 82 (ఎ), 172, 327లను చేర్చాలనే ప్రతిపాదన కూడా ఉంది. లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన 82 (ఎ)లో ఉంది. ఇది కాకుండా, 83లో పార్లమెంటు సభల పదవీకాలానికి సంబంధించిన నిబంధన కూడా ఉంది. అంతే కాకుండా సార్వత్రిక ఎన్నికల తర్వాత రాష్ట్రపతి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయాన్ని కూడా చట్టంలో పేర్కొన్నారు. అయితే 2029 లోక్‌సభ ఎన్నికలు మునుపటిలా నిర్వహించనున్నారు. ఆ తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు అమలులోకి వస్తుందని తెలుస్తోంది. ఈ బిల్లుకు అనుకూలంగా 269 ఓట్లు, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. దీంతో బిల్లుపై చర్చలో జేపీసీకి అభ్యంతరం లేదని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేయడంతో దీనిని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపాదించారు. సమిలితో పాటు పైన ప్రస్తావించిన అనేక అంశాలను చట్టంలో పొందుపరిస్తేనే బిజెపి చిత్తశుద్ధి చాటుకోగలదు. అందుకు అన్ని రాజకీయ పార్టీలు ఇందుకోసం పట్టబట్టాల్సి ఉంది.



# ధరణి స్థానంలో భూ భారతి

### అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తెచ్చిన ప్రభుత్వం

### గత పాలకుల ధరణి మోసాలను ఎండగట్టిన పొంగులేటి

**తెలంగాణలో సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 ఆర్వోఆర్ - భూభారతి చట్టాన్ని రూపొందించామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఇటువంటి అద్భుతచట్టాన్ని ప్రవేశపెట్టే అవకాశం తనకు లభించడం మరచి పోలేని విషయమని అన్నారు. 1971లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు ఉపయోగపడిరదని, ముఖ్యంగా రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏడేళ్ల పాటు కూడా ప్రజోపయోగంగా ఉపయుక్తమయ్యిందని తెలిపారు.**

**హైదరాబాద్,డిసెంబర్18(నినాదం):** ధరణిలో జరిగిన అవతవకలను అరికట్టి, రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పంతోనే భూభారతిని తీసుకుని వస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. భేషజాలకు పోయి 'ధరణి'ని మార్చడం లేదని.. ప్రజాసమస్యల పరిష్కారానికే ఆ పోర్టల్‌ను రద్దు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన పోర్టల్ వల్ల 4 నెలలు రిజిస్ట్రేన్లు జరగలేదన్నారు. శాసనసభలో 'భూభారతి' బిల్లును పొంగులేటి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ధరణితో అనేక మంది ఇబ్బందులు పడిన మాట వాస్తవం. ఆ పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చాం.. ఇప్పుడు వేస్తున్నాం. ధరణి స్థానంలో భూభారతిని తీసుకొస్తున్నాం. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు లిఖితపూర్వకంగా సూచించిన అంశాలను పొందుపరిచాం. ముసాయిదా బిల్లును 40 రోజులు వెబ్‌సైట్‌లో ఉంచాం. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టాం. రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో ఒకరోజు చర్చ కూడా నిర్వహించాం. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలను పరిశీలించి భూభారతి తీసుకొచ్చాం. ప్రతి గ్రామానికి ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తాం. భూ వివాదాలపై అప్పీలుకు ట్రైబ్యునల్ ఏర్పాటు చేస్తాం. అనుభవదారుల కాలాన్ని కూడా ఈ కొత్త బిల్లులో పొందుపరిచాం. 33 మాడ్యూల్స్‌తో ఉన్న దాన్ని 6 మాడ్యూల్స్‌తో పునఃప్రక్షాళన చేస్తున్నాం'అని పొంగులేటి సభలో వివరించారు.

అర్ధరాత్రి నాలుగు గోడల నడుమ రూపొందిన ధరణి చట్టం వలన సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షలాది సమస్యలను తెచ్చిపెట్టిందని చెప్పారు. కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిరదన్నట్లు ధరణి పోర్టల్‌తో లెక్కలేనన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, నాటి ప్రతిపక్షనేత , నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , నేటి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పాదయాత్రల సందర్భంగా ధరణిని సముద్రంలో కలుపుతామని ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆమేరకు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, ఒక్క గుంట భూమి ఉన్న వారు కూడా తమను నమ్మారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకుగాను ఆర్వోఆర్ 2020ను పూర్తిగా ప్రక్షాళన చేసి భూభారతిని రూపొందించామని చెప్పారు. తాము ఆగస్టు 2న ముసాయిదాను ప్రవేశపెట్టడమేగాక ప్రత్యేకంగా 40 రోజుల పాటు వెబ్ సైట్‌లో పెట్టి ప్రజాప్రతినిధులు,కవులు , మేధావులు, విశ్రాంత అధికారుల సలహాలు సూచనలు స్వీకరించి కొత్త చట్టానికి రూపకల్పన చేశామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు 7 పేజీలు, వినోద్‌రావు 5 పేజీల సలహాలు . సూచనలు చేశారని వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. 33 జిల్లాలలో ఒక్కోరోజు ప్రత్యేక చర్చా వేదికలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. ధరణ కారణంగా ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కేసముద్రం మండలం నారాయణపురంలో కె. రవి అనే ఎంపీటీసీ సభ్యులు భూ సమస్లలను బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలందరి దృష్టికి తీసుకువెళ్లారని , ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదని చెప్పారు. అంతేగాక సర్వేనంబర్లు 149,150, 154,156, 168 తదతరాల్లోని 1398 ఎకరాల భూమి తరతరాలుగా అక్కడి గిరిజనుల సాగుబడిలో ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ధరణి –2020 ఆర్వోఆర్ చట్టం వచ్చాక వారి హక్కులకు భంగం వాటిల్లేలా సదరు భూములు అటవీ భూములని తేల్చిచెప్పారని దీంతో గిరిజనులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని మంత్రి వివరించారు. భూభారతి బిల్లుకు సంబంధించి 22–23 సార్లు అభిప్రాయాలు తీసుకున్నామని, అందువల్లే బిల్లు ప్రవేశపెట్టడంలో .జాప్యం జరిగిందని మంత్రి పొంగులేటి చెప్పారు. ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగ పడేలా బిల్లు తయారుచేసేందుకు కృషి చేశామని, సాదాసీదా బిల్లును ప్రజలపై రుద్దే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని మంత్రి స్పష్టం చేశారు. భూమి చుట్టూ మనిషి జీవితం ముడిపడి ఉంటుంది. తరతరాలుగా మనిషి జీవితానికి, భూమికి విడదీయరాని అనుబంధం ఉంది. భూమి పేదరికాన్ని దూరం చేస్తుంది. ఆత్మగౌరవంతో బతికే అవకాశాన్ని ఇస్తుంది. కష్టానికి తగిన ప్రతిఫలాన్ని ఇస్తుంది. గ్రామాల్లో భూమే ప్రధాన జీవనాధారం. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలది. కానీ గత ప్రభుత్వం దీన్ని విస్మరించింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1971లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్టం 49 ఏండ్లు విజయవంతంగా అమలైంది. ప్రజల అవసరాలే లక్ష్యంగా అసైన్డ్ లాండ్స్ మొదలు అనేక విధాన నిర్ణయాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు ఒక భద్రత, భరోసా. అందుకే ఇప్పటికీ ఇందిరమ్మను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటున్నారు. ధరణి కారణంగా భూ యజమానికి తెలియకుండానే చేతులు దాటిపోయేలా చేసింది. కాళ్ళకింద నేల కదిలిపోయినా పేదలు వారి ఆవేదనను చెప్పుకోడానికీ మార్గం లేకుండా చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మా సీఎం రేవంత్‌రెడ్డి గారి సూచన మేరకు ధరణి కష్టాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి భూ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేశాం. రెవెన్యూ చట్టాలను ఈ కమిటీ అధ్యయనం చేసింది. ప్రజల నుంచి చట్టం రావాలనే ఉద్దేశంతో అదే రోజున సీసీఎల్ఏ వెబ్‌సైట్‌లో కూడా ముసాయిదా బిల్లును అందుబాటులో ఉంచాం. దాదాపు పాతిక రోజుల పాటు ప్రజా ప్రతినిధులు, రైతుసంఘాల ప్రతినిధులు, మేధావులు, సామాన్య ప్రజానీకం, రిటైర్డ్ అధికారుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించాం. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు సదస్సులు నిర్వహించి అభిప్రాయలను స్వీకరించారు. చివరకు 2020 చట్టంలో ప్రధాన పాత్ర పోషించిన తన్నీరు హరీశ్‌రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచనలు కూడా స్వీకరించాం. ఒక చట్టం మీద ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా ఎంజాయ్‌మెంట్ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు. రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా వచ్చే మ్యుటేషన్ జరిగేటప్పుడు ఏవైనా తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునే వ్యవస్థ (అథారిటీ)ని ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా పనికొచ్చేదున్నదంటే... రిజిస్ట్రేషన్, ఆ వెంటనే మ్యుటేషన్ జరిగే వెసులుబాటే. కానీ దురదృష్టవశాత్తూ తప్పులకు పరిష్కారం చూపే వ్యవస్థ లేదు. సేల్ డీడ్, వారసత్వం ... కాక కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38–ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హక్కులపై మ్యుటేషన్ పవర్స్ ను ఆర్డీవో.... సాదాబైనామా ... : 2020 నవంబరు 10 వరకు ఆన్‌లైన్‌లో వచ్చిన సుమారు 9.24 లక్షల దరఖాస్తులకు పరిష్కారం...చూపుతామని అన్నారు. దేశంలో ప్రతీ పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో మన రాష్ట్రంలో భూములకూ భూధార్ నంబర్...తెస్తామని అన్నారు. 2014కు ముందు రెవెన్యూ రికార్డుల నిర్వహణ, జమాబందీ ఎలా ఉండేదో ఇకపైనా అదే విధంగా కొనసాగిస్తాం. త్వరలోనే ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమిస్తాం. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది. భూ వివాదాల గ్రీవెన్స్, అప్పీళ్ళ కోసం లాండ్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు... అవసరాన్ని, ప్రాంతాన్ని బట్టి సంఖ్యపై ప్రభుత్వ నిర్ణయం...ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని, రికార్డుల్ని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తారుమారు చేస్తే సీసీఎల్ఏ ద్వారా రివిజన్ చేసుకునే ఆప్షన్ ను ఈ చట్టంలో పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ అధికారులపై చర్యలు: ప్రభుత్వ ఆస్తుల్ని ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసే అధికారులపై చర్యలు తీసుకుని శిక్షించే అధికారాన్ని ఈ చట్టం ద్వారా తీసుకొస్తున్నాం అన్నారు. 2014 కి ముందు పాస్ బుక్కులు కలిగి ఉంది అనుభవదారుడిగా పొసిషన్ లో ఉన్న వారు ధరణి తరువాత రోడ్డున పడ్డారు. గత ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించింది. భూ భారతిలో పట్టాదారులు, అనుభవదారులు అభద్రతాభావానికి గురి కావాల్సిన అవసరం లేదు. ఈ చట్టం వీరికి సముచిత స్థానం కల్పిస్తాం. రెవెన్యూ రికార్డులు టాంపరింగ్ జరగకుండా కంప్యూటర్ రికార్డులతో పాటు నిర్ణీత కాల వ్యవధిలో మాన్యువల్ కాపీని కూడా రెవెన్యూ కార్యాలయాలలో భద్రపరుస్తాం అన్నారు. గత ప్రభుత్వం కొన్ని వివరాలను బహిర్గతం కాకుండా లాకర్లలో బంధించింది. ఇప్పుడు భూ–భారతితో ఎవరైనా ఎక్కడి నుంచైనా చూసుకునేలా డిస్‌ప్లే చేస్తున్నాం. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా ఎవరైనా భూ భారతి ద్వారా ప్రభుత్వానికి తెలియ చేయవచ్చు. ఆ భూముల్ని పరిరక్షించేలా ఈ చట్టాన్ని రూపొందిస్తున్నాం. భూ–భారతిలో దరఖాస్తు చేసుకున్న భూములున్న ఆసాములకు వారి మొబైల్ నెంబర్లకే అప్‌డేట్స్ వెళ్ళే సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. గతంలో ధరణి కారణంగా అన్యాక్రాంతమైన భూముల వివరాలను భూ భారతి ద్వారా బట్టబయలు చేస్తాం. 2014కు ముందు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల దగ్గర ఉన్న ప్రభుత్వ భూముల జాబితాలోని రెవెన్యూ, ఎండోమెంట్, వక్ఫ్, భూదాన్, ఫారెస్ట్ తదితర భూముల వివరాలను ధరణిలోని డేటాతో పోల్చి చూసి అన్యాక్రాంతమైన భూముల వివరాలను బహిర్గతం చేస్తాం. ప్రభుత్వ భూముల్ని ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా వదిలేది లేదు. ఆ భూముల్ని తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతాం. రూల్స్ ఫ్రేమ్ అయిన తర్వాత గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు పెట్టి అధికారులతో పాటు నేను, సహచర ప్రజా ప్రతినిధులతో కలిసి పరిష్కారాన్ని యుద్ధ ప్రాతిపదికన కనుగొంటాం. అందరికీ ఆమోదయోగ్యంగా తీసుకొస్తున్న భూ–భారతి చట్టం కనీసం వందేళ్ళు వర్ధిల్లుతుందని ఈ ప్రభుత్వం బలంగా నమ్ముతున్నదని మంత్రి వివరించారు.

# భారత్,అమెరికాలది బలమైన బంధం

### అధ్యక్షుడు బైడెన్ బృందం వ్యాఖ్యలు

### భారత్ పన్నుల భారంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్ :
అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్.. మరోసారి భారత్ 'సుంకాల' అంశాన్ని ప్రస్తావిస్తూ..అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అమెరికా ఉత్పత్తులపై న్యూదిల్లీ అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తోందని ఆరోపించారు. దీనికి ప్రతీకార పన్ను తప్పదంటూ మళ్లీ హెచ్చరికలు చేశారు. ఫ్లోరిడాలోని తన ఎస్టేట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదిలాఉండగా.. భారత్, అమెరికా సంబంధాలపై ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ యంత్రాంగం కీలక వ్యాఖ్యలు చేసింది. బైడెన్ పాలనలో ఇరుదేశాల మధ్య బంధం మరింత బలపడిరదని పేర్కొంది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా దీన్ని కొనసాగించాలని ఆశాభావం వ్యక్తంచేసింది. భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రాతో భేటీ సందర్భంగా అమెరికా విదేశాంగశాఖ డిప్యూటీ సెక్రటరీ కర్ట్ కాంప్‌బెల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా ఉత్పత్తులపై భారత్, బ్రెజిల్ వంటి దేశాలు అత్యధిక టారిఫ్‌లు విధిస్తున్నాయి. 100, 200శాతం పన్నులు వేస్తున్నాయి. దేనికైనా ప్రతిచర్య ఉంటుంది. వాళ్లు మాపై పన్నులు విధిస్తే మేమూ అంతేస్థాయిలో పన్నులు వసూలు చేస్తాం. ఒకవేళ భారత్ 100శాతం పన్నులు విధిస్తే మేము వారిపై అలాగే ఛార్జ్ చేయకూడదా? ఆయా దేశాలు సుంకాలు వసూలుచేయడం అనేది వారి ఇష్టమే. కానీ, మేం కూడా అలాగే స్పందిస్తాం' అని ట్రంప్ వివరించారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు కూడా ట్రంప్ పలుమార్లు సుంకాల అంశంపై ఇదేతరహా వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. జీఎస్‌పీ (జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్) కింద అమెరికాకు అర్హత గల అభివృద్ధి చెందుతున్న దేశాలు సుంకం రహిత ఎగుమతులు చేయడానికి వీలుంటుంది. అయితే ఈ హోదాను పునరుద్ధరించేందుకు ఇరుదేశాల మధ్య కొంతకాలంగా చర్చలు జరుగుతున్నాయి.



### ఇండియాకు వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

ఇండియాకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వార్నింగ్ ఇచ్చాడు. కాబోయే అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్.. పన్నుల అంశంలో భారత విధానాన్ని తప్పుపట్టారు. అమెరికా ఉత్పత్తులపై భారీగా దిగుమతి సుంకాన్ని భారత్ వసూల్ చేస్తున్నదని, దానికి ప్రతీకారంగా మేం కూడా ట్యాక్స్‌ను వసూల్ చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఒకవేళ భారత్ పన్ను వసూల్ చేస్తే, వాళ్లకు కూడా మేం ట్యాక్స్ వేస్తామని, ఇది ప్రతిచర్యగా ఉంటుందని, దాదాపు అన్ని అంశాల్లో భారత్ అధిక దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నదని, కానీ తామేమీ ట్యాక్స్ వసూల్ చేయడం లేదని ట్రంప్ తెలిపారు. చైనాతో జరిగిన వాణిజ్య ఒప్పందంపై ప్రశ్న వేసిన సమయంలో.. ట్రంప్ ఈ సమాధానం ఇచ్చారు. ఇండియాతో పాటు బ్రెజిల్ కూడా తమ ఉత్పత్తులపై అధిక దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నట్లు ట్రంప్ ఆరోపించారు.

# తెలుగోడి సాహిత్య సేవకు పట్టం..

### అభ్యుదయ కవి లక్ష్మీ నారాయణ అత్యున్నత పురస్కారం

### కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్‌ను గెలుచుకున్న కవి

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుతం ఉత్తమ సాహిత్యాన్ని అందించే సృజనాత్మక సాహిత్యవేత్తలకు ప్రతి సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందజేస్తుంది. భారతీయ సాహిత్య పురస్కారాల్లో అత్యున్నతమైన పురస్కారంగా ప్రసిద్ధిగాంచిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ 2024 సంవత్సరానికి గాను పలు భాషలకు చెందిన సాహితీ వేత్తల కథలు, కవితలు, సంపుటాలకు ఈ అత్యుత్తమ పురష్కారం అందుకోనున్నారు. తెలుగు భాషలో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరుకి చెందిన ప్రముఖ కవి, న్యాయవాది కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ కోసం ఎంపికయ్యారు. లక్ష్మీ నారాయణ వృత్తి రీత్యా న్యాయవాది. అంతేకాదు ఆయన అభ్యుదయ కవి. శ్రామిక పక్షపాతిగా పేరు గాంచారు.

# కొత్త ఏడాదిలో మహాకుంభమేళా

### అఖారాల పర్యవేక్షణతో కఠిన ఆంక్షలు

అలహాబాద్ :

కొత్త ఏడాదిలో కుంభమేళా పలకరించబోతున్నది. అయితే ఇక్కడ మార్గదర్శకాలు ఇప్పుడు చ ర్చగా మారాయి. ప్రయాగ్‌రాజ్ లోని మహా కుంభమేళా మరోసారి వార్తల్లో నిలిచింది. కొత్త సంవత్సరంలో జరగనున్న మహా కుంభమేళా లో సనాతనయేతరుల ప్రవేశాన్ని అఖారా పరిషత్ నిషేధించిన తరువాత, ఇప్పుడు నాగ సన్యాసులు కూడా కొత్త మార్గదర్శకాలను వెల్లడిరచారు. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. సనాతనేతరులు ఎవరైనా మన సంస్కృతితో ఆటలాడినా లేదా జాతర ప్రాంతంలోకి ప్రవేశించినా వారిని పట్టుకుని కఠిన శిక్షలు వేస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్యపై తామే చర్యలు తీసుకోగలమని నాగ సన్యాసులు చెబుతున్నారు. ఇంతకు ముందు కూడా సనాతనేతరులు మహాకుంభంలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తున్నట్లు అఖారా పరిషత్ ప్రకటించింది. ఇప్పుడు నాగ సన్యాసులు.. అఖారా పరిషత్ ప్రకటనకు మద్దతిచ్చి దాన్ని అమలు చేసే దిశగా గట్టి అడుగులు వేశారు. మహా కుంభమేళాలో పాల్గొనే వారు నుదుటిపై తిలకం, మణికట్టుపై కాలవ తప్పనిసరి అని.. సందర్శకుల మహా కుంభమేళా ప్రాంతంలోకి ప్రవేశించడానికి ఇవి ఉన్నవారికి మాత్రమే అనుమతించబడతారని స్పష్టం చేసింది. హిందూ మతాన్ని భ్రష్టు పట్టించే ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు జునా అఖారాకు చెందిన నాగ సన్యాసి శంకర్ భారతి తెలిపారు. మత స్వచ్ఛతను కాపాడేందుకే ఈ మార్గదర్శకాన్ని అమలు చేశామని చెప్పారు. దీన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఖారాస్‌లోని అన్ని ప్రవేశాల వద్ద పోలీసులను మోహరింపజేస్తామని.. తాము చేసిన మార్గదర్శకాలను పాటించేలా చూస్తామని నాగ సన్యాసులు చెప్పారు. ఎవరైనా దోషులుగా తేలితే శిక్ష అనుభవించాల్సిందే నని చెప్పారు. అఖారాకు చెందిన మహిళా సన్యాసి దివ్య గిరి ఈ మార్గదర్శకానికి మద్దతు ఇస్తూ మహిళా సన్యాసుల అఖారాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. అఖారా వెలుపల ఒక మహిళా సాధువును ఉంచుతామని వారు వారి నుదిటిపై తిలకం పెట్టుకున్న తర్వాత మాత్రమే లోపలికి అనుమతించనున్నామని చెప్పారు. భారతీయ సంస్కృతి త్రివేణీ సంగం పవిత్రతను కాపాడేందుకు ఈ చర్య తీసుకున్నట్లు నాగ సన్యాసులు స్పష్టం చేశారు. నాగ సన్యాసిలు తమ అఖారాలు దీనితో సంబంధం ఉన్న సాధువులు మొత్తం జాతర ప్రాంతాన్ని గమనిస్తారని చెప్పారు.



# ఈ రహదారికి మరమ్మతులెన్నడో

- ఎనిమిది కిలోమీటర్ల మేర గ్రావెల్ పోయాలి
- వ్యవసాయ మార్గంపై ఎమ్మెల్యే దృష్టి సారించాలి



**ఆళ్లపల్లి, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని తునికి బండల రామంజిగూడెం రాయిలంక గ్రామాలకు చెందిన సుమారు 400 మంది రైతులు వ్యవసాయ పనులకు వెళ్లే దారి సాఫీగా లేదని ఆమూడు గ్రామాల దొర, పటేళ్లు వరుసగా గొగ్గెల వెంకటయ్య, పూనెం కృష్ణ, గొగ్గెల కనకరాజు, పూనెం కృష్ణ, గొగ్గెల కృష్ణ, తాటి కృష్ణమూర్తి వాపోతున్నారు. ఈ మేరకు మూడు గ్రామాల రైతులు బుధవారం వ్యవసాయ పనులు మానుకుని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఆ మార్గంపై బైఠాయించారు. ఈ సందర్భంగా దొర, పటేళ్లు మాట్లాడుతూ.. రామాంజిగూడెం నుంచి గుండాల మండలంలోని సజ్జలబోడు గ్రామానికి వెళ్లడానికి 8 కిలో మీటర్ల సమీప మార్గమని అన్నారు. అదేవిధంగా మూడు గ్రామాల రైతులు వ్యవసాయ పనులకు ఈ మార్గం గుండానే వెళ్తారని తెలిపారు. గత కొన్నేళ్లుగా ఆ మార్గంలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, మిల్లర్లు, ద్విచక్ర వాహనాలు వెళ్లడంతో పాటు గత ఏడాది భారీ వర్షాలకు ఆ రోడ్డంతా కోతకు గురై, గుంతలు పడ్డాయన్నారు. దీనికి తోడు కొందరు రైతులు చేనులో నిలిచిన నీళ్లను ఆ రోడ్డుకు మళ్ళించడం చేస్తున్నారని తెలియజేశారు. దాంతో రోడ్డు మరింత బురదమయం అవుతుందన్నారు. రైతులు ప్రస్తుత సీజన్లో రైతులు మొక్కజొన్న పంట కోతకు మిల్లర్లు తీసుకెళ్తున్న క్రమంలో, మొక్కజొన్న పంటను బస్తాల్లో నింపి ట్రాక్టర్లలో తీసుకొస్తున్న క్రమంలో గుంతలు పడిన ఆ మార్గంలో బోల్తా పడ్డాయన్నారు. దాంతో రైతులు వ్యయప్రయాసలకు గురయ్యారని చెప్పారు. అదృష్టవశాత్తూ జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎటువంటి ప్రాణహాని కలగలేదని తెలిపారు. ప్రతి ఏడాది వ్యవసాయ పనులకు వెళ్లి, వచ్చే క్రమంలో రైతులు ఆ దారిలో అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఇకనైనా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని మూడు గ్రామాల రైతులు వ్యవసాయ పనులకు, సజ్జలబోడు గ్రామానికి వెళ్ళే పాత దారికి సుమారు 8 కిలో మీటర్ల మేర గ్రావెల్ రోడ్డు పోయాలని ముక్త కంఠంతో కోరుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనెం నిర్మల, ఈసం లక్ష్మి, వాగబోయిన రుక్మిణీ, మొకల శారద, మొకల శేఖర్, పూనెం బొర్రయ్య, ఈసం రామారావు, పూనెం బుచ్చయ్య, గొగ్గెల కాంతారావు, మేకల రాజేష్, సాగబోయిన సమ్మయ్య, పఠాన్ సాధిఖ్, తాటి నీలమయ్య, గొగ్గెల సాంబశివరావు, పూనెం నర్సింహారావు, గొగ్గెల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## హక్కుల సాధన కొరకు పోరాటలే శరణ్యం



**ఆళ్లపల్లి, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జరిగిన మండల కమిటి సమావేశమునకు టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ భోజ్యా అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు రామాచారి, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు మాట్లాడుతూ... వెట్టి చాకిరిని వ్యతిరేకిద్దాం! సమగ్ర శిక్ష ఉద్యోగుల, ఉపాధ్యాయులన్యాయమైన పోరాటాన్ని సమర్థిద్దాం! కేజీబివియు ఆర్ఎస్ సమగ్ర ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 10నుండి చేస్తున్న ఉద్యమానికి మద్దతు ఇద్దాం!సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారి వెంట నిలుద్దాం!విద్యారంగంలో క్రియా శీలక పాత్ర పోషిస్తున్న, కెజిబివి,యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులన్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లు,కార్మికులు,అన్ని వర్గాల ప్రజాస్వామిక వాదులంతా వారికి మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి బోధన సిబ్బందిని రెగ్యులర్ ఉపాధ్యాయులుగా భోధన నేతర సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి. ఉద్యోగభద్రత కల్పించాలి. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసే వరకు కనీస మూలవేతనం చెల్లించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేయాలి. అందరి ఉద్యోగులమాదిరిగా హెల్త్ కార్డులు జారీ చేయాలి. సమగ్ర శిక్ష కెజిబివిలలో పని చేస్తున్న ఉద్యోగుల, ఉపాధ్యాయినిల సిబ్బంది రెన్యువల్ పద్ధతిని తొలగించాలి.గురుకుల ఉపాధ్యాయినులతో సమానం 27రోజులు సాధారణ సెలవు లు, పిల్లల సంరక్షణా సెలవులు,హిస్టరెక్ట మీ సెలవులు కల్పించాలని అన్నారు ఈకార్యక్రమంలో, బిక్షమయ్య, లాలయ్య, కె. రామయ్య, లక్ష్మి నారాయణ, రామకృష్ణ, శ్రీనువాస్,కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలైకి పయనమైన అయ్యప్పలు



**ఆళ్లపల్లి, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని రామాలయం సన్నిధిలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వాముల మహా పడిపూజ మహోత్సవం తెల్లవారుజామున బుధవారం అయ్యప్ప స్వాములు 41 రోజులు, అయ్యప్ప దీక్షలు పూర్తి చేసుకుని స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలై కి పయనమయ్యారు. తదనంతరం స్వాములకు ప్రత్యేక పూజలుతో ఇరుముల్లు కట్టారు. స్వాములంతా శరణు ఘోస చెప్పుకుంటూ నగర సంకీర్తన చేస్తూ గ్రామ పురవీధుల్లో డప్పు సౌండ్ శరణు ఘోషతో పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సదానంద చారి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా బేబీ ప్రిన్స్ షో వేడుకలు





**మణుగూరు, డిసెంబర్ 18( నినాదం న్యూస్):** మణుగూరు సింగరేణి కాలరీస్ సంస్థలో ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ప్రకాష్ వన్ కాలనీ గ్రౌండ్స్ లో సింగరేణి సంస్థ బేబీ ప్రిన్స్ షో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఒకటి నుంచి ఐదు సంవత్సరాలు వరకు పిల్లలకి బేబీ షో ప్రిన్స్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వేడుకల్లో గెలుపొందిన బాల బాలికలకు బహుమతులు కూడా ప్రధానం చేశారు. వేడుకల్లో ప్రధాన అతిథిగా పాల్గొన్న జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మరికొంతమందిఉన్నతాధికారులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం దుర్గం రామచంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, సింగరేణి సంస్థఔన్నత్యాన్ని గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా వేడుకలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారంగా ఉన్న సింగరేణి కాలరీస్ ఘనత ఔన్నత్యాన్ని యావత్ దేశానికి తెలియజేసే విధంగా వేడుకలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బేబీ షో ప్రిన్స్ కార్యక్రమంలో పాల్గొన్న బాల బాలికలను ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రోత్సహిస్తున్నామని దీనిలో భాగంగానే గెలుపొందిన బాల బాలికలకు విలువైన బహుమతులు కూడా ప్రధానం చేస్తున్నామని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్ ఓ టు జి ఎం శ్యాంసుందర్ శ్రీనివాస్ డీజీఎం పర్సనల్ రమేష్ మరి కొంతమంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# క్షయవ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

- ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర



**ఆళ్లపల్లి, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని పీహెచ్సీ ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర తెలిపారు. భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి భారతదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ షివిర్ లో భాగంగా ఆళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంఘమిత్ర ఆధ్వర్యంలో కాచనపల్లి ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని గల అనంతోగు గ్రామాల ప్రజలకు, గిరిజన ఆశ్రమ బాలికల వసతి గృహంలో పిల్లలకు క్షయ వ్యాధి పై అవగాహన,అనుమానితుల గుర్తింపు, శాంపిల్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయని, అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అని తెలిపారు. క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ చర్చించుకుని అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని కోరారు. లేనిచో క్షయ వ్యాధి బారిన పడి మరణం పొందిన జాబితాలో మనతోపాటు మన కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తూ వ్యాధి లక్షణాలు అయినా 15 రోజులకు మించి దగ్గు, జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం,ఆయాసం, అలసట,తేమడలో రక్తం పడటం,మెడచుట్టూ,సంకలో, గజ్జలో గడ్డలు వంటి ప్రధాన లక్షణాలు ఉన్నవారు, గతంలో క్షయ వ్యాధికి మందుల వాడిన వారు వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు, 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకొని తద్వారా మరణాన్ని నివారించుకోవచ్చు అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గేవరకు నిరంతర సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహార నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల రూ.1000లు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. టీబి అనుమానితుల నుంచి 10 తెమడ నమూనాలను సేకరించి ట్రూ నాటుకి పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ శంకర్, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెచ్ వి సులోచన, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి

- మహా పడిపూజలో పాల్గొన్న చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్



**చేవెళ్ల, డిసెంబర్ 18(నినాదం న్యూస్):** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని చేవెళ్ల అసెంబ్లీహించాడు పామేన భీమ్ భరత్ అన్నారు.చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం కేతి రెడ్డిపల్లి గ్రామంలో మోత్కుపల్లి కృష్ణ రెడ్డి నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజ కార్యక్రమంలో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ గారు,మండల అధ్యక్షులు మాణయ్యా , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, చేవెళ్ళ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరసింహా రెడ్డి, ఎంపీటీసీ గణేష్ గౌడ్ , విఠల్ యాదవ్ , శ్రీనివాస రెడ్డి చిలుకూరు రాజు కేబుల్ రాజు, గ్రామ సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "ఫార్ములా-ఈ" రేస్ అంశంపై రాష్ట్ర శాసనసభలో చర్చ జరిపించాలి

- శాసన సభాపతికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా హరీష్ రావు నేతృత్వంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఇతర బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ను కలిసి గత కొంతకాలంగా ఫార్ములా-ఈ రేస్ పై వస్తున్న నిరాధార ఆరోపణలపై శాసనసభలో చర్చ జరిపించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఫార్ములా - ఈ" రేస్ నిర్వహణలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎటువంటి పొరపాట్లు చేయలేదని, నిబంధనల మేరకే "ఫార్ములా - ఈ" నిర్వాహకులకు చెల్లింపులు జరిగాయని సభా ప్రతికి వివరించారు. ఈ విషయంను కేటిఆర్ ఇప్పటికే స్పష్టం చేశారని, ప్రభుత్వం మాత్రం "ఫార్ములా - ఈ" రేసింగ్ వ్యవహారంలో అవినీతి జరిగిందంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ కక్షపూరితంగా బిఆర్ఎస్ పార్టీపై, కేటీఆర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. నాలుగు గోడల మధ్య కాదు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు నిజా నిజాలు తెలియజేసేందుకు అసెంబ్లీ వేదికగా కేటీఆర్ చర్చకు సిద్ధంగా ఉన్నారని, ఈ అంశాన్ని సభలో చర్చించేలా సభాపతి నిర్ణయం తీసుకోవాలని సభాపతిని కోరారు.

## మల్కాజ్గిరి నియోజకవర్గ సమస్యలపై సీఎంకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వక్ఫ్ బోర్డు సి.ఈ.ఓ ఇటీవల వక్ఫ్ భూముల్లో రిజిస్ట్రేషన్ల నిలిపివేయాలని, వంద సర్వే నెంబర్లతో కూడిన నిషేధిత జాబితాను విడుదల చేసిన నేపథ్యంలో ప్రజలు ,మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి నిషేధిత జాబితాలో నుండి తమ కాలనీలు,బస్తీలకు చెందిన సర్వే నంబర్లను తొలగించాలని ఎంతో కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని ఇండ్లు కట్టుకున్నామని, తమకు అన్యాయం జరగకుండా చూడాలని కోరగా.వక్ఫ్ బోర్డు ప్రకటించిన జాబితాలోని బస్తీల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పేదల పక్షాన నిలబడతాన్నని ఎమ్మెల్యే మాటిచ్చారు, మల్కాజిగిరి నియోజకవర్గంలో 382 ఎకరాల విస్తీర్ణంలో 100 సర్వే నెంబర్లను వక్ఫ్ బోర్డు కు చెందినదిగా ప్రకటించగా, దీనిలో 70 కాలనీలు,బస్తీలు, దాదాపు 30 ఏళ్ల క్రితమే ఏర్పడ్డాయి, 1,967 కుటుంబాలు , దాదాపు ఒక లక్ష జనాభా ఉన్నారని, ఇప్పుడు రిజిస్ట్రేషన్ల నిలిపివేస్తే పేద ప్రజల అవసరానికి ఆడపిల్లల పెళ్లిళ్ల సమయానికో , పైచదువుల కోసమో ఇండ్లను అమ్ముకోవాలన్నా, కొనుక్కోవాలన్నా, రిజిస్ట్రేషన్లు జరగకపోతే ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వక్ఫ్ బోర్డు ప్రకటించిన నిషేధిత జాబితాలో నుండి పేద ప్రజల ఇండ్లను తొలగించాలని, అదేవిధంగా గౌతమ్ నగర్ డివిజన్ ప్రజల దాహార్తి తీర్చేందుకు 5ml రిజర్వాయర్ ను నిర్మించాలని ,మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని చెరువుల పరిరక్షణ మరియు సుధరీకరణ కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.

## బెయిల్ రావడం పట్ల హర్షం




**కొడంగల్, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** లగచర్ల ఘటనలో పోలీసులు ఎ1గా జైల్లో నిర్బంధించిన మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి,ఎ2గా నిర్బంధించిన సురేష్ రాజ్ తోపాటు 24 మంది రైతులకు బుధవారం నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు కావడంతో బిఆర్ ఎస్ నాయకులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.నరేందర్ రెడ్డి తోపాటు అరెస్టైన రైతులందరికీ బెయిల్ రావడానికి కృషిచేసిన బిఆర్ ఎస్ నాయకులు మాజీ మంత్రులు కెటిఆర్,హరీష్ రావు, సత్యవతి రాథోడ్, సభితా ఇంద్రారెడ్డి,లకు బొంరాస్ పేట్ మండల బిఆర్ ఎస్ నాయకులు నెహ్రూ నాయక్, లక్ష్మణ్ నాయక్, నర్సింహా నాయక్, హీరునాయక్, లు కృతజ్ఞతలు తెలిపారు. కోర్టులో వాదనలు వినిపించి బెయిల్ మంజూరు చేయించిన న్యాయవాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రైతులకు బెయిల్ రావడానికి బిఆర్ పార్టీ తమ భుజానవేసుకుని, పార్టీలకు సంబంధం లేకుండా అరెస్టైన రైతులందరినీ బయటకు తీసుకువచ్చిందనీ,త్యాగాల పునాదుల మీద నిర్మాణానమైన పార్టీ కాబట్టి ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## అయ్యప్ప స్వాములకు ఆర్థిక సాయం



**మహేశ్వరం, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండలం గడ్డమీది తండా గ్రామపంచాయతీ అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మాణం కొరకు తన వంతుగా రూ.25 వేలు విరాళంగా అందజేసిన బిజెపి నాయకులు (మైసిగండి) సభావట్ రాందాస్ నాయక్ మాట్లాడారు.. అయ్యప్ప స్వాములకు స్వామివారి ఆశీర్వాదంతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా జరగాలని అయ్యప్ప స్వామికి ఆయన కోరారు. స్వామి వారి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందాలని స్వామివారికి కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని భక్తులకు కోరారు. అయ్యప్ప స్వాములకు విరాళంగా అందజేసి యువత ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వాములు పాండు, కిషన్, శ్రీను, లచ్చిరాం మల్లేష్, వినోద్, కళ్యాణ్, సురేష్ పాల్గొన్నారు.

# సైన్స్‌ను పరిశీలన ద్వారా అభ్యసించాలి

- సైన్స్ పై ఆసక్తి ఉంటే సాంకేతికతలో అభివృద్ధి సాధిస్తాం
- జిల్లా సీఎంఓ సామల రమేష్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సైన్స్‌ను పరిశీలన ద్వారా అభ్యసించాలని జిల్లా సీఎంఓ సామల రమేష్, ఎంఈఓ దేవా నాయక్ అన్నారు. జిల్లా స్థాయి బయాలజీ టాలెంట్ టెస్ట్ బుధవారం స్థానిక భూపాలపల్లి ఉన్నత పాఠశాలలో టీబీఎస్ఎఫ్ అధ్యక్షులు బి.ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హజరైన వారు మాట్లాడుతూ జీవశాస్త్ర అధ్యయనం ద్వారా భవిష్యత్తులో బయోటెక్నాలజీ, జెనెటిక్ ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ రంగాలలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉంటాయన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని, వినూత్న ఆలోచనలు పెంపొందించుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు ఈనెల 28న జరగనున్న రాష్ట్రస్థాయి టాలెంట్ లో పాల్గొంటారని తెలిపారు. కాగా తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళేశ్వరం విద్యార్థి కె.అలేఖ్య, ద్వితీయ స్థానం మహాదేవ్‌పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కే.వంశీ గెలుచుకున్నారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు విద్యార్థి కే అజయ్, ద్వితీయ స్థానంలో మోడల్ స్కూల్ ఎడ్లపల్లి విద్యార్థిని హారిక గెలుపొందింది. తృతీయ స్థానంలో కె.రామ్ చరణ్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ విద్యార్థి గెలుచుకున్నాడు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ప్రసన్న , జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, తెలంగాణ బయాలజీ టీచర్ ఫోరం ఆర్థిక కార్యదర్శి ఎస్. కుమారస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్. మార్క వీణావాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్రి శ్రీనివాస్, మామిడి సురేష్, హెచ్. సమ్మయ్య, సునీల్, సంపత్ కుమార్, రాజు, ఈ కుమారస్వామి, సేవా నాయక్, కరుణశ్రీ, సువర్ణ , కామిడి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజెన్స్ ముందస్తు అరెస్ట్



**మంగపేట, డిసెంబర్18 (నినాదం న్యూస్) :** విద్యుత్ ఆర్టిజెన్స్ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపును దృష్టిలో ఉంచుకుని మండలంలోని విద్యుత్ ఆర్టిజెన్స్ ను ( విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్లను ) మంగపేట పోలీసులు బుధవారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ ఆర్టిజెన్స్ ( విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్లు ) మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో గత కొన్ని ఏళ్లుగా పని చేస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్స్ గా మిగ్ లో పని చేస్తున్న 20 వేల మందిని గత ప్రభుత్వం పర్మినెంట్ చేశామని చెప్పి స్టాండింగ్ ఆర్డర్స్ ఇచ్చి ఆర్టిజెన్స్ గా పేరు పెట్టి గత ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరిస్తుందని గెలిపించుకున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పలు మార్లు తమ సమస్యలను తమ రాష్ట్ర జేఏసీ ద్వారా విన్నవించామని అన్నారు. అయినా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. దీంతో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఛలో ఇందిరా పార్క్ ధర్నా కోసం హైదరాబాద్ బయలుదేరిన తమను మంగపేట పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారని అన్నారు. తమను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్లు, సిబ్బంది సీహెచ్.విజయ్, పీ. శ్రీధర్, వై.అశోక్, వై.రమేష్, తిరుపతి, ఎల్.రాజు, బీ.శంకర్, బీ.స్వామిరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి





**చౌటుప్పల్, డిసెంబర్ 18 (నినాదం న్యూస్) :** బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయలని ఆ పార్టీ చౌటుప్పల మండలం ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు యాట సత్తయ్య పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండలంలోని మందోళ్లగూడెం గ్రామంలోని 10వ బూత్ మంగళవారం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. 10వ బూత్ అధ్యక్షులుగా నెట్టు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కాటం నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరకాల జగదీష్, తంగెల్ల వెంకటేష్, యాట రాంబాబు, షణ్ముఖ చారీ, నరేష్, ప్రవీణ్, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేసి ఆదుకోవాలి

- అనంతగిరి మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వర రావు



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 18(నినాదం న్యూస్):** గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా అనంతగిరి మండల వ్యాప్తంగా గ్రామ సర్పంచులు చేసిన పనులకు సంబంధించి బిల్లులు మంజూరు కాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యను పరిగణలోకి తీసుకొని బిల్లులు మంజూరు చేయాలని అనంతగిరి గ్రామ మాజీ సర్పంచ్ వెనెపల్లి వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.... సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రతిపక్ష పార్టీలు అసెంబ్లీలో ప్రస్తావించాయని, తప్పనిసరిగా అధికార పార్టీ కాంగ్రెస్ పరిగణలోకి తీసుకొని బిల్లులు మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత సర్పంచులు బిల్లులు పై ఎవరు ఆందోళన చెందవద్దని కలిసికట్టుగా పోరాడి ప్రభుత్వంని ఒప్పించి బిల్లులు మంజూరు చేయించుకుందామని తెలిపారు...

## రాష్ట్ర స్థాయి ట్యాలెంట్ టెస్ట్‌కు రాజుపేట జడ్పీ స్టూడెంట్స్




**మంగపేట, డిసెంబర్ 18 (నినాదం న్యూస్) :** రాజుపేట జడ్పీ పాఠశాలకు చెందిన ససుగొండ నందిని, కానూరి గాయత్రి లక్ష్మి ఇద్దరు విద్యార్థులు డిసెంబర్ 22న హైదరాబాదులో జరగనున్న రాష్ట్ర స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికైనట్లు రాజుపేట జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ బుధవారం తెలిపారు. జాతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ( డిసెంబర్ 22) పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం సంయుక్తంగా ములుగులో నిర్వహించిన జిల్లా స్థాయి టి.మ్యాస్ టాలెంట్ టెస్టులో రాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని ససుగొండ నందిని ఇంగ్లీష్ మీడియంలో, కానూరి గాయత్రి లక్ష్మి తెలుగు మీడియంలో ప్రథమ స్థానాలను సాధించినట్లు రాజుపేట జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ తెలిపారు. ములుగు జిల్లా నుండి విద్యార్థుల యొక్క ప్రతిభకు పదును పెట్టి వారికి గైడ్ టీచర్లుగా వ్యవహరించిన పాఠశాల గణిత ఉపాధ్యాయని, ఉపాధ్యాయులకు, రాష్ట్ర స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికైన విద్యార్థులకు రాజుపేట జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 22న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానాన్ని సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చేందుకు సరియైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికైన విద్యార్థులకు ససుగొండ నందిని , కానూరి గాయత్రి లక్ష్మిలకు సూచించారు. రాష్ట్ర స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టు కు ఎన్నికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది ప్రశంసించారు.

## పుట్ట మధు చేసిన ఆరోపణలు అవాస్తవం

- రిజిస్ట్రేషన్ మొదలైంది తెరాస ఉన్నప్పుడే
- లోకల్ లీడర్‌దే పెద్దన్న పాత్ర



**పలిమేల, డిసెంబర్ 18 (నినాదం న్యూస్) :** 2013 లో దళిత రైతుల పేరు ఖబ్జా(అనుభవదారు)కాలంలో ఎక్కించింది శ్రీధర్ బాబు పుట్ట మందుకు ఇంతకు ముందే పలిమేల రైతు భూ సమస్య గురించి తెలుసు మరి 10 ఏండ్ల నీ పాలనలో వాళ్లకు పట్టాలు ఎందుకు ఇవ్వలేదు..... ఎందుకు ఒక్కసారి కూడా హోదాలో వాళ్ళను పలకరించి హామీ ఇవ్వలేదు వనమా రాంచందరావు కాంగ్రెస్ అన్నావు మరి గుజ్జుల సునీతా రాజిరెడ్డి నీ మనుషులు కాదా... ఆ పేర్లు ఎందుకు విలేకరుల సమావేశం లో ఎత్తడం లేదు దొంగ రిజిస్ట్రేషన్ లకు ప్రధాన సాక్షి గుజ్జుల రాజిరెడ్డి కాదా, అతను సహచరుడే కదా.... అతనిమీద విచారణకు ఎందుకు డిమాండ్ చేయడం లేదు నీ నాయకత్వం లో, గుజ్జుల రాజిరెడ్డి కనుసన్నల్లోనే నాలుగేండ్ల కిందటనే ఈ భూములు అమ్ముకున్నమాట నిజం కాదా, పలిమేల లోకల్ నాయకులకు కమీషన్ ఇప్పించింది నువ్వు కాదా.. మంత్రి తమ్మునికి వాటా ఇస్తున్నారా.... నీకు కల వొచ్చిందా లేక దక్కన్ సిమెంట్ వాళ్ళు నీ చెవిలో చెప్పింద్రా ఈ ఆరోపణలు దమ్ముంటే ఆధారాలతో నిరూపించు. లేకుంటే రాజకీయ సన్యాసం తీసుకో. 2013 లో దళిత రైతుల పేరు ఖబ్జా(అనుభవదారు ) కాలంలో ఎక్కించింది శ్రీధర్ బాబు. ఖబ్జా కాలాన్ని తీసేసి రైతుల గోస పుచ్చుకున్నది నీ ప్రభుత్వం. ఇవాళ మళ్ళీ అనుభవదారు కాలాన్ని పహానీ లో పెట్టి రైతులకు మేలు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. పలిమేల రైతులు నీ నక్క జిత్తుల మాటలు నమ్మరు వాళ్లకు నిజాలు తెలుసు. మండల కేంద్రంలో ప్రెస్ మీట్ పెడితే రైతులు నిన్ను నిలదీసి ప్రశ్నిస్తారని దూరంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసావు. తహసీల్దార్ దొంగ రిజిస్ట్రేషన్ గురించి నీకు ముందుగా తెల్వదని కాళేశ్వరం శివునిమీద ప్రమాణం చేసి చెప్పు. ఈ విషమం పై ముందుగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు స్పందించి రైతులకు న్యాయం చేస్తున్నారు. విచారణకు ఆదేశించారు తహసీల్దార్ సస్పెండ్ అయ్యాడు, రిజిస్ట్రేషన్స్ రద్దు అవుతున్నాయని తెలిసిన తర్వాతనే కదా నువ్వు మొసలి కన్నీరు మొదలు పెట్టింది...... దొంగే దొంగ దొంగ అన్నట్టు చాటుగా నీ అనుచరులను తహసీల్దార్ దగ్గరికి పంపి, పొద్దున మొసలి కన్నీరు కారుస్తున్నావా.. రంగేసుకున్నంత మాత్రాన గుంట నక్క రాజైపోతుందా. ఇకనుంచైనా పుట్ట మధు ఇలాంటూ అర్థం లేని ఆరోపణలు చేయడం మానుకువాలి, శ్రీధర్ బాబు గారు రైతులకు న్యాయం చేస్తున్నారు మీరు ప్రజలు అబద్దాలు చెప్పి ఆయన మీద బురద చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోము. కార్యక్రమం లో మండల అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందెరా రాజేందర్, జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటస్వామి పంకేనా మాజీ సర్పంచ్ బోచ్చు శ్రీనువాస్, ఎస్సి సెల్ అధ్యక్షులు బా డిశా సారయ్య, సీనియర్ నాయకులు కుమ్మరి అంజయ్య, రైతులు పాల్గో న్నారు.

## కలెక్టర్ స్పందించి అనుమతులు రద్దు చేయాలి

- ఇథనాల్ పరిశ్రమ అనుమతులు రద్దు చేసేంతవరకు ఐక్యంగా ఉద్యమిస్తాం
- తక్షణమే కలెక్టర్ స్పందించి అనుమతులు రద్దు చేయాలి
- ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపు



**కోదాడ /మోతే, డిసెంబర్18 (నినాదం న్యూస్):** ఇథనాల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేసేంతవరకు ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాటాలు చేస్తామని నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మోతే మండలం మండలం సర్వారం గ్రామంలోఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ గ్రామ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ మోతే మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ పనులు పూర్తి అయితే చుట్టుపక్కల గ్రామాలైన ఆత్మకూర్ (ఎస్) మండలంశెట్టి గూడెం, కోట పహాడ్, మోతే మండలం సర్వారం, కూడలి, అప్పన్నగూడెం, బురకచర్ల, గోల్ తండా, మేకల పాటి తండా, సిరికొండ గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, వీటితో పాటు చుట్టుపక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పైఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.ఈ ఇథనాల్ కంపెనీ కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నెలకొని ఉందన్నారు. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ 20 కిలోమీటర్ల మేర మనుషులు బతికే పరిస్థితి ఉండదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతుల పంటలు పూర్తిగా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికార ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

**పోరాట కమిటీ ఏకగ్రీవం...**

24మంది తో ఎన్ఎంకె ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా నాయకులు మండారి డేవిడ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీజిల్లా నాయకులుమట్టిపల్లి సైదులు, నారబోయిన వెంకట్ యాదవ్, ఆవుల నాగరాజు యాదవ్, నల్లెడ మాధవరెడ్డి, గంట నాగయ్య,కునుకుంట్ల సైదులు,కాకి సురేందర్ రెడ్డి, కాంపాటి దిలీప్, కాకి నారాయణ రెడ్డి, జంపాల స్వరాజ్యం, అలుగుబెల్లి వెంకటరెడ్డి, పోడపంగి ముత్తయ్య, సర్వారం గ్రామ నాయకులు వెంకటేశ్వరరావు, మేకల గురుకిష్ణ, ఉప్పుల మధు యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, పల్స మల్సూర్, వీరబోయిన లింగ యాదవ్, మేకల రామన్న, బాలాజీ నాయక్, నల్లాల శ్రీను ఉప్పుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి ఒడి బియ్యం వేడుకలు



**చింతపల్లి, డిసెంబర్18 (నినాదం న్యూస్) :** మండల కేంద్రం లోని వనితా శక్తి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ మాత ఆలయంలో అమ్మవారికి బుధవారం వడిబియ్యం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సుమారు 40 మంది మహిళలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఒడి బియ్యం వేడుకల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు.

## బాధ్యతతో పని చేస్తే ఆదర్శంగా నిలుస్తాం

- డాక్టర్ అప్పయ్య సేవలు మరువలేనివి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతతో విధులు నిర్వర్తిస్తే నలుగురికి ఆదర్శంగా నిలుస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపాలరావు అన్నారు. ఇటీవల బదిలీపై వెళ్లిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్యకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో వీడ్కోలు సన్మాన మహోత్సవ సమావేశం నిర్వహించారు. ఈసమావే శానికి హజరైన ఆయన మాట్లాడుతూ ఒక సాధారణ గిరిజన బిడ్డగా జన్మించి ఉన్నత చదువులు చదివి ములుగు జిల్లాకు వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా దాదాపు 8 సంవత్సరాలు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. జిల్లాలోని మారుమూల గ్రామాలతో పాటు వాగులు వంకలు దాటి అడవి గుట్టల ప్రాంతంలో నివసించే గిరిజనులు, గుత్తి కోయాలకు వైద్య సదుపాయాలు అందించడమే గాక అక్కడి వారికి ఆహార అలవాట్లు ప్రభుత్వ వైద్య సేవల పట్ల అవగాహన కల్పించడం గొప్ప విషయమని అన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు జిల్లా ఉన్నత అధికారులు రాష్ట్ర స్థాయి మంత్రితో పాటు రాష్ట్ర గవర్నర్ చేత అభినందనలు అందుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అప్పయ్య అని అన్నారు. వైద్య సేవలు అందించడంలో ములుగు జిల్లాకే కాక ఇతర జిల్లాల అధికారులకు ఆదర్శవంతుడిగా ఎదిగాడని కొనియాడుతూ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ చంద్రకాంత్, ఆఫీస్ సూపరిండెంట్, ఇన్చార్జి డెమో సంపత్, ఏఎంఓ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ గణేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆఫీస్ డిఈఓ కిరణ్ సతీష్ అనిల్‌తో పాటు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం

- టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 18(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలోని బస్టాండ్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సూర్య డయాగ్నస్టిక్స్ కేంద్రాన్ని బుధవారం వారు ఇరువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఆధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన డయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ,కోదాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పార్టీ పట్టణ యువత అధ్యక్షులు దేగ శ్రీధర్, మత్స్యశాఖ చైర్మన్ వీరాస్వామి,మాజీ ఎంపీటీసీ అంబటికర్ర శ్రీను, మాజీ సర్పంచులు ముత్తినేని కోటేశ్వరరావు, చిలకమూడి విశ్వేశ్వరరావు,సాదే కోటేశ్వరరావు, బోడపూడి సత్యనారాయణ,ధారావత్ సైదులు, ముస్తఫా, సిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గూగులోతు సురేష్,డాక్టర్ ప్రణీత్ గుప్తా,అంబటికర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపురం గ్రామ 68వ బీజేపీ నూతన బూత్ కమిటీ ఎన్నిక



**చౌటుప్పల్ డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండలంలోని అల్లాపురం గ్రామంలో బుధవారం 68వ బూత్ సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కొలను జనార్దన్ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి బూత్ ఎన్నికల ఇంచార్జ్ నూనె సహదేవ్, సీనియర్ నాయకులు ఉడుగు యాదయ్య సమక్షంలో 68వ బూత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. 68వ బూత్ అధ్యక్షులుగా సామ పెద్దిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా భూతం కిరణ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి బూత్ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు అంజిరెడ్డి, ఫకీర్ వెంకటరెడ్డి, సుర్కంటి పాండు రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పెంటారెడ్డి, వెంకట్ రెడ్డి, మహేందర్, బాలకృష్ణ ఎస్.కె మదర్, బాలరత్నం తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



**చింతపల్లి, డిసెంబర్ 18(నినాదం న్యూస్) :** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడే చదివి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని డి ఐ ఓ దస్రు నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని అలుక జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలకై అధ్యాపకులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలన్నారు. ప్రైవేటు కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలలో మెరుగైన ఫలితాల సాధన కోసం కృషి చేయాలి అన్నారు.విద్యార్థులకు మరో 90 రోజులే పరీక్ష సమయం మిగిలి ఉన్నందున పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని కోరారు. కళాశాలలకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. నల్లగొండ జిల్లా ఇంటర్ మీడియట్ ఫలితాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపాల్ ధన్ రాజ్, అధ్యాపకులు ఉన్నారు.

# కంపు.. కంపు..

- కుళ్ళిన గుడ్లు కాలువలో
- ముక్కు మూసుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి
- కోదాడ -అనంతగిరి రహదారి మార్గమధ్యంలో



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** కోదాడ-అనంతగిరి రహదారి మార్గమధ్యంలోని ఐటిఐ కళాశాల సమీపంలోని కాల్వలో కుళ్ళిన గుడ్లు పడేస్తున్నారు. దీంతో వాహనదారులు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి. భయంకరమైన వాసన వెదజల్లుతుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికుల పేర్కొంటున్న ప్రకారం బాతు కూలిన గుడ్లు పడేస్తున్నారని, ఇలా ప్రతి నెల ఇదేవిధంగా ఇక్కడ కాలువలో పడేసి పోతారని, ఇదే విషయం పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇలా బాతు గుడ్లు పడేయడంతో నీరు సైతం కలుషితమవుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
19 డిసెంబర్ 2024
www.ninadam.co.in

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



**మహేశ్వరం, డిసెంబర్ 17 ( నినాదం న్యూస్)**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన బాణవత్ కేశ్లి (87) అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం అన్న ముఖ్య అనుచరుడు తారా సింగ్ ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేయడం జరిగింది. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి నేనున్నానని వరుస కల్పించారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీను హనుమంతు లక్ష్మీపతి పెద్దలు కార్యకర్తలు అభిమానులు సభ్యులు స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడిటేషన్ ఉచిత శిక్షణ





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శ్రీ కె. ఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ వోకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో మెడిటేషన్, స్ట్రెస్ మేనేజ్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మానసిక ఒత్తిడి (స్ట్రెస్) ని ఎలా తగ్గించుకోవాలి, ఏకాగ్రతను ఎలా పెంచుకోవాలి, ధైర్యంగా ఎలా ఉండాలి, పరీక్ష సమయంలో విద్యార్థులు భయపడకుండా ఎలా ఉండాలి అని విద్యార్థులకు సూచించారు. ఈ విషయం పై కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమూన్ మాట్లాడుతూ భయపడి వెనకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు వెళ్లి విజయం సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు బృందం కూడా పాల్గొన్నారు.

## అమీత్‌షాకు అధికార గర్వంతో కళ్ళు నెత్తికెక్కాయి

- అమీషాపై తక్షణమే దేశద్రోహం కేసు నమోదు చేసి జైలుకు పంపాలి
- రాజేంద్రనగర్ అసెంబ్లీ బీఎస్పీ అధ్యక్షులు యాదయ్య డిమాండ్



**శంషాబాద్ డిసెంబర్ 18 (నినాదం న్యూస్)**
పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా ప్రసంగిస్తూ ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా చేసి మాట్లాడి చిన్న చూపుతో అంబేద్కర్ ని అవమానించే విధంగా మాట్లాడటం సరికాదని ఆ మాటలను వెంటనే ఉపసంహరించు కోవాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని రాజేంద్ర నగర్ అసెంబ్లీ అధ్యక్షులు బిఎస్పీ నేత మల్లగల్ల యాదయ్య డిమాండ్ చేశారు. అంబేద్కర్ పేరును హేళనగా మాట్లాడడం అంటే భారతదేశాన్ని హేళనగ చేసి మాట్లాడడమే, అంబేద్కర్ దేశ అభివృద్ధికి దిక్సూచి అన్నారు. అంబేద్కర్ పేరు అనేది ఈ దేశంలో ఈక్వాలిటీ ప్రిన్సిపుల్ అని ఈ దేశంలో 80 శాతం మంది ప్రజల ఫ్యాషన్ అంబేద్కర్ పేరని తెలిపారు. అమీత్ షాకు అధికార గర్వంతో కళ్ళు నెత్తికెక్కి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా సమాజంలో అలజడి సృష్టించాలని కుట్రలో భాగమేనని ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ పేరును హేళన చేసి మాట్లాడిన అమీత్ షా పై తక్షణమే దేశద్రోహం కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.

## సిపిఐ 100 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించండి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి పిలుపు



**చేవెళ్ల, డిసెంబరు 18 (నినాదం న్యూస్):** సిపిఐ పార్టీ 100 వసంతాలు వేడుకలను వాడ వాడల గ్రామ గ్రామాన వరుస వలెను ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి పిలుపునిచ్చారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి హాజరై కార్యకర్త లతో కలిసి గోడ పత్రికను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 లో ఏర్పడి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వాడవాడలా గ్రామ గ్రామాన సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహించి భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క ఘనతను ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ యాదగిరి శ్రీకాంత్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18 (నినాదం న్యూస్)**
అసెంబ్లీ శీతాకాల సమావేశాల ప్రశ్నోత్తరాలలో భాగంగా "విద్యార్థులకు విదేశీ విద్య, ఉపకార వేతనాల" అంశంపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించగా ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం లభించలేదు . ఈ ప్రశ్నోత్తరాలలో భాగంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ, బ్రాహ్మణ, అగ్రవర్ణాల కులాలకు చెందిన పేద, మధ్య తరగతి విద్యార్థులు తమ ఉన్నత విద్యకై, ఉజ్వల భవిష్యత్తుకై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 20 లక్షల రూపాయలను విద్యార్థులకు అందజేస్తూ విదేశీ విద్యను ప్రోత్సహించారని పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విదేశీ విద్యను నిర్వీర్యం చేస్తూ పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయక విద్యార్థులను - విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. మూడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రభుత్వం విదేశీ విద్యపై 100 కోట్లు వెచ్చించేందుకు ఎందుకు వెనకాడుతున్నారో ప్రభుత్వం తెలియజేయాలని కోరారు. విదేశీ విద్యపై బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రభుత్వం నుంచి పొంతనలేని సమాధానాలు లభిస్తున్నాయి. ఇక్కడ అంకెల గారడే తప్పా విదేశీ విద్య ఆచరణలో ప్రభుత్వానికి నిబద్ధతలేదనేది స్పష్టమవుతోందన్నారు.విదేశీ విద్య ఉపకార వేతనాలపై ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా...? అని ప్రశ్నిస్తే ఏమీ లేవు అంటూనే మరో పక్క 104 కోట్ల బకాయిలను చూపించడం, అసలు ఎన్ని దఫాలు చెల్లించారు, ఇంకా ఎన్ని దఫాలు పెండింగ్లో ఉన్నాయంటే సరైన సమాధానం లేదని సభ దృష్టికి తెచ్చారు.
మంత్రి దేశీ విద్య, ఉపకార వేతనాలపై ఒకటి రెండవ ఇన్స్టాల్మెంట్లు పెండింగ్లో ఉన్నాయని చెబుతున్నారు.గత ప్రభుత్వ హయాంలోనే 2023 డిసెంబర్ వరకు 7801 మంది విద్యార్థుల కోసం సుమారు 1131.56 కోట్ల రూపాయలు చెల్లించి మొదటి దఫా ఇన్స్టాల్మెంటును పూర్తిగా చెల్లించిదన్నారు. ప్రభుత్వ మాత్రం రెండు, మూడో దఫా ఇన్స్టాల్మెంట్లలో బకాయిలను చెల్లించాల్సి ఉండగా గత పది సంవత్సరాల విదేశీ విద్య, ఉపకార వేతనాల చెల్లింపు పై చర్చిస్తూ సభను, ప్రజలను గందరగోళానికి గురిచేస్తోంది. మేము గత ప్రభుత్వ హయాంలో 20 లక్షల రూపాయలు విదేశీ విద్య, ఉపకార వేతనాలకు చెల్లిస్తే, కాంగ్రెస్ పార్టీ 25 లక్షల రూపాయలు ఇస్తామంటూ మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి, సంవత్సరం గడుస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకపోవడం విచారకరమన్నారు. విదేశీ విద్య, ఉపకార వేతనాల తీరు కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టు తయారయిందన్నారు.ప్రభుత్వాన్ని నమ్ముకొని విదేశీ విద్య, ఉపకార వేతనాలపై విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అక్కడ ఇరుక్కుపోయి, ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పదేపదే చెబుతున్న విదేశీ విద్య, ఉపకార వేతనాల భవిష్యత్తు ప్రభుత్వ నిర్లక్ష్యంతో నేడు ప్రశ్నార్థకంగా మారింది.ప్రభుత్వంలో నేడు 10% కమీషన్లు ఇస్తేనే బిల్లులు చెల్లించే పరిస్థితి తయారయింది. ఇకనైనా ప్రభుత్వం 10% కమీషన్లకు చెక్కుపెట్టి విదేశీ విద్య, ఉపకార వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద సూచించారు.

## సఫాయి కార్మికుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలి

- సఫాయి కర్మచారుల జాతీయ కమిషన్ చైర్మన్ వెంకటేశన్



**రంగారెడ్డి, డిసెంబర్ 18 (నినాదం న్యూస్) :** సఫాయి కర్మచారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సక్రమంగా అమలు చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అన్ని చర్యలు చేపట్టాలని సఫాయి కర్మచారుల జాతీయ కమీషన్ చైర్మన్ ఎమ్.వెంకటేశన్ అన్నారు. బుధవారం సమీకృత రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో సఫాయి కర్మచారుల జాతీయ కమీషన్ చైర్మన్ ఎమ్.వెంకటేశన్ సఫాయి కర్మచారులకై జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న పథకాల పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా అధికారులు, జీ.హెచ్.ఎం.సి అధికారులు, మున్సిపల్ కమీషనర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ సఫాయి కర్మచారులకు పునరావాసం కల్పించుటలో ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సఫాయి కర్మచారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్లలో, మున్సిపాల్టీలలో పని చేస్తున్న సఫాయి కర్మచారులకు వేతన స్లిప్, పిఎఫ్, ఇయస్ఐ, బీమా అందిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్లు తెలిపారు. సఫాయి కర్మచారులు అశుభ్రమైన ప్రాంతాలలో పారిశుద్య పనులు చేయడం వలన వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని వీరు నివసించే ప్రాంతాలలో సంవత్సరానికి 2 సార్లు తప్పని సరిగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సఫాయి కర్మచారులకు ఉపాధి కల్పనలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్లలో కర్మచారులను నియమించి వీరికి ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను అందించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని సంక్షేమ పథకాలు వారు సద్వినియోగపర్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా కార్మికులకు ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సఫాయి కర్మచారులకు ప్రధానమంత్రి భీమా యోజన స్కీమ్ పై అవగాహన కల్పించాలని అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయమునకు చేరుకున్న సఫాయి కర్మచారుల జాతీయ కమీషన్ చైర్మన్ ఎమ్.వెంకటేశంను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ స్వాగతం పలికారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామరావ్, జిల్లా ఎస్.సి.కార్పొరేషన్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, సఫాయి కర్మచారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం అందజేత



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కు చెందిన గైక్వాడ్ బాలాజీ భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు నాలుగవ అంతస్తు నుండి కిందపడి తీవ్రగాయాల పాలైనాడు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో శ్రీనివాసనగర్ కాలనీలో నాలుగవ అంతస్తులో సెంట్రింగ్ చెక్క కొడుతూ ప్రమాదవశాత్తు కిందపడి రెండు కాళ్లు, వెన్నుపూస విరిగాయి. ఇంటి యజమాని వెంకటరెడ్డి నిజాంపేట్ లో ఒక ప్రైవేటు హాస్పటల్లో చేర్చి వైద్యం ఖర్చులు చెల్లించి హాస్పటల్ నుండి వెళ్లిపోయారు. హాస్పిటల్ యాజమాన్యం రోగిని వెంటనే తీసుకెళ్లాలని ఒత్తిడి తేగా దిక్కుతోచని సెంట్రింగ్ కార్మికుడి కుటుంబ సభ్యులు సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులను కలసి తమకు జరిగిన అన్యాయాన్ని తెలిపారు. విషయం అర్థం చేసుకున్న సిఐటియు నేతలు కుటుంబ సభ్యులతో కలిసి హాస్పటల్ కు చేరుకొని ఇంటి యజమానితో చర్చించి ఐదు లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు ఇప్పించి, హాస్పిటల్లో వైద్య ఖర్చులకు గాను మరో మూడు లక్షల రూపాయలు ఇప్పించారు. అనంతరం సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు లేకపోవడం వల్ల ఇంటి యజమానులు, బిల్డర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడ వలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో 50 లక్షల మంది అసంఘటిత రంగంలో మేస్త్రీలు, పారకాళ్లు, సెంట్రింగ్ ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లు కార్పెంటర్లుగా పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రత కల్పించాలని సూచించారు. గాయపడిన కార్మికులకు ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని, తీవ్ర గాయాలతో మంచానికే పరిమితమైన కార్మికుల కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పసుల అంజయ్య జిల్లా నాయకులు ఐలాపురం, రాజశేఖర్ శంకర్, చంద్రశేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఆధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్





- కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18 (నినాదం న్యూస్) :** ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బారి ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా తరలి వెళ్లారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో కలిసి నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి, ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు బారి ఎత్తున్న పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంప్‌ను పరిశీలించిన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**మహేశ్వరం, డిసెంబర్ 17 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండలంలోని ముదివెన్ గ్రామంలో బుధవారం ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు . ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో కడ్తాల్ మండలంలో కొనసాగుతున్న హెల్త్ క్యాంప్ మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ వైద్యానికి నోచుకోలేని బడుగు బలహీన వర్గాల కోసం వారికి వైద్యం అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఈ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు నాయకులు పొట్టి శ్రీను వినోద్ శంకరయ్య జంగయ్య జగన్ గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సేవలకు దక్కిన గుర్తింపు

- టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర స్పోక్స్ పర్సన్‌గా సంతోష్ కుమార్
- పలువురి ప్రశంసలు



**మహేశ్వరం, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** ప్రముఖ న్యాయవాది, వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గుంజి సంతోష్ కుమార్ వడ్డెర కమ్యునిటి, ప్రజలకు చేస్తున్న లీగల్ సేవలకు గుర్తింపు లభించింది. గుంజి సంతోష్ కుమార్ ను టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గా నియమిస్తూ బుధవారం లీగల్ సేల్ రాష్ట్ర చైర్మెన్ పొన్నం అశోక్ గౌడ్ తెలంగాణ హైకోర్టులో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. గుంజి సంతోష్ కుమార్ విద్యార్థి దశ నుండే ఉద్యమాలు నిర్మిస్తూ.. న్యాయవాద సంఘాల్లో చురుగ్గా పాల్గొంటూ తన వడ్డెర జాతి అభ్యున్నతికి బాటలు వేస్తున్న తరుణంలో సంతోష్ కుమార్ ను లీగల్ సెల్ స్పోక్స్ పర్సన్ గా నియమించినట్టు తెలిపారు. అనంతరం సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. తనమీద నమ్మకంతో తనకు రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గా నియమించిన తెలంగాణా కాంగ్రెస్ పార్టీకి, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కన్వీనర్ రంజిత్ గౌడ్, పొన్నం అశోక్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి (వీఆర్పీఎస్) నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో వీఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి శివకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల ఉపేంద్ర తదితరులు ఉన్నారు.

## ఛలో రాజ్‌భవన్‌కు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**అల్వాల్, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** ఏఐసీసీ పిలుపుమేరకు టి పి సి సి ఆధ్వర్యంలో చలో రాజు భవన్ కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారి ఆధ్వర్యంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీ గా తరలివెళ్ళడం జరిగింది ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్,బీకే శ్రీనివాస్,బాబు, సత్యనారాయణ, ఇందిరాప్రియదర్శిని, ఆశా, రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఇస్తారి,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నం



**అల్వాల్, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** సాయి సూర్య ఎన్‌క్లేవ్, ఏకలవ్య నగర్, వెంకన్న కాలనీ పార్క్ సరిహద్దులో ఉన్న డ్రైనేజీ మార్గంలో పవన్ ఎన్‌క్లేవ్ వెంచర్ వాళ్ళు కబ్జా చేయుటకు ప్రయత్ని స్తునారని, కాలనీ అసోసియేషన్ సభ్యులు జిహెచ్ఎంసి కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. మైనంపల్లి హన్మంత్ రావు గారి సహకారంతో కబ్జా కి గరైన పార్క్ ని కాపాడి పార్క్ ని అభివృద్ధి చేయడం జరుగుతుంది, అంతలోనే మల్లి కబ్జా కి ప్రయతిస్తున వెంచర్ యజమానులు,. జీహెచ్ఎంసీ డిసి శ్రీనివాస్ రెడ్డికి, టౌన్ ప్లానింగ్ అధికారులకు, హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న కాలనీ అధ్యక్షుడు కె.సందీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్‌రెడ్డి, కోశాధికారి రవీందర్, సంయుక్త కార్యదర్శి ప్రభాకర్ మరియు మల్లారెడ్డి కోరారు.

## అల్పాహారంగా మొలకెత్తిన
# గింజలను తింటున్నారా?

మొలకెత్తిన గింజలు పోషక విలువలతో నిండిన ఆహారం. వీటిని ఆరోగ్యానికి ఒక అద్భుతమైన ఆహారంగా తీసుకుంటాం. ఇవి విటమిన్ %జ, ఖ, దీ%, మినరల్స్, ప్రొటీన్లు, ఫైబర్‌లకు గొప్ప మూలం. ప్రాసెస్ సమయంలో గింజలలోని పోషకాలు పెరిగి, తేలికగా జీర్ణమయ్యే విధంగా మారతాయి. అల్పాహారంగా మొలకెత్తిన గింజలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, అతిగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉండవచ్చు.



మొలకెత్తిన గింజలతో ప్రయోజనాలు:

మొలకెత్తిన గింజల్లో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, విటమిన్ కె, ఫోలేట్, ఇనుము వంటివి ఎక్కువగా ఉంటాయి. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. మొలకెత్తిన గింజల్లో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో అతిగా తినడం నిరుత్సాహపడుతుంది. మొలకెత్తిన గింజల్లో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచే మరియు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మొలకెత్తిన గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ముడతలు, మచ్చలు వంటి సమస్యలను తగ్గిస్తుంది.

దుష్ప్రభావాలు:

కొంతమందికి మొలకెత్తిన గింజలకు అలర్జీ ఉండవచ్చు. అలర్జీ ఉన్నవారు మొలకెత్తిన గింజలు తినడం వల్ల చర్మం దురద, ఉబ్బరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదుర్కోవచ్చు. అతిగా మొలకెత్తిన గింజలు తినడం వల్ల కొంతమందికి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఒకే రకమైన మొలకెత్తిన గింజలను అధికంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఇతర పోషకాలు లభించకపోవచ్చు. మొలకెత్తిన గింజలను శుభ్రంగా కడగకపోతే బ్యాక్టీరియా సంక్రమణ వచ్చే అవకాశం ఉంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు.

మొలకెత్తిన గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, అతిగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉండవచ్చు. అందుకే, మితంగా తీసుకోవడం మంచిది. మొలకెత్తిన గింజలను తినే ముందు శుభ్రంగా కడగాలి. ప్రారంభంలో తక్కువ మొత్తంలో మొలకెత్తిన గింజలు తీసుకొని క్రమంగా పెంచుకోవాలి. ఒకే రకమైన మొలకెత్తిన గింజలను మాత్రమే తినకుండా, వివిధ రకాల మొలకెత్తిన గింజలను తీసుకోవడం మంచిది. అలర్జీ ఉన్నవారు మొలకెత్తిన గింజలను తీసుకోవడానికి ముందు వైద్యుని సలహా తీసుకోవాలి.

## ఈ "స్వర్గపు పండు" తింటే
# ముసలితనమే రాదు.!



గ్యాక్ ఫ్రూట్ ఒక ప్రత్యేకమైన పండు. ఇది ఆగ్నేయాసియా ప్రాంతానికి చెందినది. ముఖ్యంగా వియత్నాం, చైనా, థాయిలాండ్ మరియు ఇతర ఆగ్నేయాసియా దేశాలలో ఎక్కువగా పండుతుంది. దీనిని "స్వర్గపు పండు" అని కూడా అంటారు. ఎందుకంటే ఇది పోషకాలతో నిండి ఉంటుంది. గ్యాక్ ఫ్రూట్ గురించిన పూర్తి వివరాలు తెలుసుకుందాం. రూపురేఖలు: గ్యాక్ ఫ్రూట్ గుండ్రంగా లేదా అండాకారంలో ఉంటుంది. పండినప్పుడు ముదురు ఎరుపు లేదా నారింజ రంగులో ఉంటుంది. బయటి చర్మం ముళ్ళతో కప్పబడి ఉంటుంది. లోపల గుజ్జు ఎరుపు రంగులో, మెత్తగా ఉంటుంది. మధ్యలో నల్లటి విత్తనాలు ఉంటాయి. గ్యాక్ ఫ్రూట్‌లో అనేక పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా క్యారెట్ కంటే 10 రెట్లు ఎక్కువ బీటా-కెరోటిన్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ %ూ% గా మారుతుంది. కంటి ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యం. టమోటా కంటే 70 రెట్లు ఎక్కువ లైకోపీన్ ఉంటుంది. ఇది ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. క్యాన్సర్ , గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తికి, చర్మ ఆరోగ్యానికి అవసరం. ఇది యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. చర్మం , కణాల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఆరోగ్యకరమైన కొవ్వులు. పోషకాలను శరీరం గ్రహించడానికి సహాయపడతాయి. ఆరోగ్య ప్రయోజనాలు: గ్యాక్ ఫ్రూట్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. దీనిలోని అధిక బీటా-కెరోటిన్ కంటి చూపును మెరుగుపరుస్తుంది. వయస్సు సంబంధిత కంటి సమస్యలను నివారిస్తుంది. అంతే కాకుండా విటమిన్ సి మరియు ఇతర యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. లైకోపీన్ , ఇతర యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. దీనిలో ఉండే ఫ్యాటీ ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. విటమిన్ సి, ఇ చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. ఉపయోగించే విధానం: గ్యాక్ పండును నేరుగా తినవచ్చు. అయితే, దీని రుచి కొద్దిగా వగరుగా ఉంటుంది. సాధారణంగా దీని గుజ్జును వంటలలో ఉపయోగిస్తారు. ముఖ్యంగా వియత్నాంలో దీనిని జియో అనే ఒక ప్రత్యేకమైన వంటకంలో వాడుతారు. గ్యాక్ సప్లిమెంట్స్ కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. "రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!"

జాగ్రత్తలు: గ్యాక్ ఫ్రూట్ సాధారణంగా సురక్షితమైనది. అయినప్పటికీ, కొందరికి అలెర్జీ ప్రతిచర్యలు కలగవచ్చు. గర్భిణీ స్త్రీలు , పాలిచ్చే తల్లులు గ్యాక్ తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# పుట్ట గొడుగులు తింటున్నారా?



**పుట్టగొడుగులు.. మన శరీరానికి కావలసిన మంచి పోషకాలు ఉన్న అద్భుతమైన ఆహారం పుట్టగొడుగులు శీతాకాలంలో వచ్చే అనేక అనారోగ్య సమస్యలకు గొప్ప పరిష్కారం చూపిస్తాయని పలువురు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు ఇవి రోగనిరోధక శక్తిని పెంపొందించడం తోపాటు అనేక వ్యాధుల నుండి మనకు రక్షణ కల్పిస్తాయని చెబుతున్నారు. ప్రస్తుతం మనం పుట్టగొడుగులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి క్షుణ్ణంగా తెలుసుకుందాం.**

### పుట్టగొడుగులలో ఫుల్ పోషకాలు

పుట్టగొడుగుల్లో మన శరీరానికి కావలసిన అనేక పోషకాలు ఉంటాయి పుట్టగొడుగులను పోషకాల పవర్ హౌస్ అని పిలుస్తారు ఇందులో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, విటమిన్ డి, విటమిన్ బి, సెలీనియం, పొటాషియం అంటే ఖనిజాలు, బీటా గ్లూకాన్స్ తో పాటు మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసే అనేక ఇతర సమ్మేళనాలు కూడా ఉంటాయి. కాబట్టి పుట్టగొడుగులను తీసుకోవడం వల్ల మన శరీరం వ్యాధులు ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

### బరువుకు, జీర్ణ సమస్యలకు పరిష్కారం

పుట్టగొడుగులను ఆహారంలో భాగంగా తీసుకుంటే బరువు తగ్గడంతో పాటు జీర్ణ సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.



### గుండె ఆరోగ్యమే కాదు ఈ సమస్యలకు చెక్

పుట్టగొడుగులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను చూసినట్లయితే పుట్టగొడుగుల లో క్యాలరీలు, కొలెస్ట్రాల్ చాలా తక్కువగా ఉంటాయి. ఇది మన గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి అంతేకాకుండా మధుమేహం, కీళ్ల నొప్పులు, మానసిక ఒత్తిడి వంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పుట్టగొడుగులు కాపాడతాయి.



పుట్టగొడుగుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా పనిచేస్తాయి. క్యాన్సర్ బారి నుండి మనల్ని కాపాడతాయి. పుట్టగొడుగులు హైబీపీని నియంత్రించి మనకు ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. పుట్టగొడుగులు మెదడు ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి.

### జీవక్రియ పెంచే పుట్ట గొడుగులు

పుట్టగొడుగులలో ఉండే రిబోఫ్లావిన్, నియాసిన్, పాంటో థినిక్ యాసిడ్లు మన శరీరంలో జీవక్రియను మెరుగుపరచడానికి దోహదం చేస్తాయి. మన పేగుల ఆరోగ్యాన్ని కాపాడతాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ నుంచి మనలను రక్షిస్తాయి. మన పేగుల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఇక చలికాలంలో పుట్టగొడుగులను తినడం వల్ల ఈ సీజన్లో వచ్చే అనేక ఇన్ఫెక్షన్లు కూడా దరిచేరవు. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న పుట్టగొడుగులను తప్పనిసరిగా ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది.



# చిన్న రేగు పండ్లు తింటే ...

రేగు పండ్లు చలికాలంలో దొరికే రుచికరమైన మరియు ఆరోగ్యకరమైన పండ్లు. చిన్నప్పుడు మనందరికీ ఇవి బాగా ఇష్టం. కానీ, వీటిలో ఎంతో మంచి గుణాలు దాగి ఉన్నాయని మనలో చాలామందికి తెలియదు. రేగి పండ్లు, లేదా జుజుబే పండ్లు, ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉన్నాయి. వీటిని తరచుగా ఆయుర్వేదం మరియు ట్రెడిషనల్ చైనీస్ మెడిసిన్‌లో ఉపయోగిస్తారు. అయితే, ఏ ఆహారాన్ని అయినా అధికంగా తీసుకోవడం వల్ల కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది.

### రేగి పండ్ల లాభాలు

విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల రేగి పండ్లు రోగ నిరోధక శక్తిని పెంచి, అనారోగ్యాల నుండి కాపాడతాయి. పీచు పదార్థం అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను నివారిస్తుంది. రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు ఎముకలను బలపరుస్తాయి.రేగి పండ్లు తినడం వల్ల నిద్ర బాగా పడుతుంది.యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు చర్మ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి.

# ఈపీఎఫ్ఓ నుంచి కీలక అప్‌డేట్..
## లాస్ట్ ఛాన్స్ మళ్లీ పొడిగింపు..

మీరు ఇంకా ఉద్యోగులకు సంబంధించిన వేతన వివరాలను దాఖలు చేయలేదా. అయితే మీరు వెంటనే చేసేయండి. ఎందుకంటే తాజాగా పదవీ విరమణ నిధి సంస్థ చివరిసారిగా ఈ తేదీని పొడిగించింది. ఆ విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.




ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నుంచి మరో కీలక అప్‌డేట్ వచ్చేసింది. విత్‌డ్రావల్ ఫండ్ బాడీ కంపెనీలు జీతాలకు సంబంధించిన వివరాలను గడువులోగా అప్‌లోడ్ చేయాలని తెలిపింది. ఈ క్రమంలో గడువును జనవరి 31, 2025 వరకు పొడిగించింది. అడ్వాన్స్ స్టైఫండ్‌పై పెన్షన్ కోసం పెండింగ్‌లో ఉన్న 3.1 లక్షల అప్లికేషన్లు ఇంకా అప్‌లోడ్ చేయలేదని గుర్తు చేసింది. ఆధునాతన స్టైపెండ్ పెన్షన్ కోసం వీటిని సమర్పించడానికి ఆన్‌లైన్ ఇన్‌స్టాలేషన్ అందుబాటులోకి వచ్చిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

అర్హులైన పెన్షనర్‌లకు నవంబర్ 4, 2022 నాటి సుప్రీంకోర్ట్ ఆర్డర్‌కు అనుగుణంగా అర్హత ఉన్న పెన్షనర్లు లేదా సభ్యుల కోసం దీనిని ఇన్‌స్టాలేషన్ చేశారు. ఇది ఫిబ్రవరి 26, 2023న ప్రారంభించబడింది. మే 3, 2023 వరకు మాత్రమే ఇది అందుబాటులో ఉండాల్సి ఉంది. అయితే కార్మికుల ప్రాతినిధ్యాలను పరిగణనలోకి తీసుకుని, ఫారమ్ ప్రాసెసింగ్ కోసం అర్హులైన పెన్షనర్‌లకు పూర్తి నాలుగు నెలల సమయం ఇవ్వడానికి జూన్ 26, 2023 వరకు సమయం పొడిగించారు. ఏదైనా ఇబ్బందులు ఏదురైతే అధిగమించేందుకు 15 రోజుల తుది అవకాశం ఇచ్చారు.

జీతాలకు సంబంధించి..

ఆ తర్వాత జూలై 11, 2023 వరకు మొత్తం 17.49 లక్షల దరఖాస్తులు పెన్షనర్ సభ్యుల నుంచి నమోదు చేయబడ్డాయి. జీతం ఎన్వలప్ వివరాలను అప్‌లోడ్ చేయడానికి సమయాన్ని పొడిగించాలని అభ్యర్థిస్తూ యజమానులు, యజమానుల సంఘాల నుంచి అభ్యర్థనలు వచ్చాయి. ప్రాతినిధ్యాల దృష్ట్యా, యజమానులు జీతం ఎన్వలప్ వివరాలు మొదలైనవాటిని సెప్టెంబర్ 30, 2023 వరకు ఆన్‌లైన్‌లో సమర్పించడానికి అనుమతించారు. ఆ తర్వాత డిసెంబర్ 31, 2023 తర్వాత పలుమార్లు మే 31, 2024 వరకు అనేక సార్లు పొడిగించారు.

జనవరి 15లోగా..

అయినప్పటికీ ప్రస్తుతం పలు కంపెనీలకు సంబంధించి 3.1 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అందువల్ల పెండింగ్‌లో ఉన్న ఈ దరఖాస్తులను మళ్లీ అప్‌లోడ్ చేయాలని %ఖూఖీ% తెలిపింది. ఈ క్రమంలో ఆయా కంపెనీలకు జనవరి 31, 2025 వరకు చివరి అవకాశం ఇస్తున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. నమోదు చేసిన కార్యకలాపాలకు సంబంధించి కొత్త సమాచారం కోరిన సందర్భాల్లో 2025 జనవరి 15లోగా ప్రతిస్పందనలు సమర్పించాల్సిందిగా ఆయా కంపెనీలకు %ఖూఖీ% సూచించింది.

నినాదం మార్కెట్

## రూ.10 వాటర్ బాటిల్
# రూ.100..
## సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్



10 రూపాయల వాటర్ బాటిల్ 100 రూపాయలకు సేల్ చేస్తున్నారని ఓ వినియోగదారుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంతేకాదు అందుకు సంబంధించిన బిల్లును సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అసహనం వ్యక్తం చేశాడు. ఆ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫారమ్ ఓ సంగీత కచేరీలో రూ.10 వాటర్ బాటిళ్లను రూ.100కి విక్రయిస్తోందని పల్లబ్ దే అనే వినియోగదారుడు ఈ మేరకు పేర్కొన్నాడు. కచేరీ వేదికలో రూ. 100కి విక్రయించడానికి జొమాటోకు ఎలా అనుమతి వచ్చిందని తెలంగాణ హైకోర్టు న్యాయవాదిని ట్యాగ్ చేస్తూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# మూడోరోజు స్టాక్ మార్కెట్ల పతనం..

## 502.25 పాయింట్లు దిగజారిన సెన్సెక్స్..!

దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతున్నది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ త్వరలోనే వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్నది. ఈ సారి వడ్డీ రేట్లలో కోత విధింవచ్చున్న ఊహాగానాలున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. అదే సమయంలో రూపాయి పతనం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మదుపరులు లాభాల స్వీకరణకు దిగుతుండడంతో మార్కెట్లన్నీ కుదేలవుతున్నాయి. బుధవారం వరుసగా మూడో రోజు మార్కెట్లు నష్టపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,666.26 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది.

ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకున్నది. ఇంట్రాడేలో 80,868.02 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 80,050.07 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 502.25 పాయింట్ల నష్టంతో 80,182.20 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 137.15 పాయింట్లు పతనమై.. 24,198.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,379 షేర్లు పురోగమించాయి. మరో 2,456 షేర్లు పతనం కాగా.. మరో 92 షేర్లు మారలేదు. ఇక సెక్టోరల్ ఫ్రంట్‌లో ఫార్మా ఒకశాతం పెరిగింది. ఆటో, ఎనర్జీ, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్,



మీడియా, రియాల్టీ 0.5 శాతం నుంచి 2 శాతం వరకు దిగజారాయి. నిఫ్టీలో ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సిప్లా, విప్రో, బజాజ్ ఆటో లాభాల్లో సాగగా.. టాటా మోటార్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, పవర్ గ్రిడ్ కార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టీపీసీ నష్టపోయాయి. బీఎస్‌ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున తగ్గాయి.

# పది పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి
- ప్రతి రోజూ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి
- ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, డిసెంబర్18 (నినాదం) :** మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు ప్రతిరోజు ఏదో ఒక సబ్జెక్టులో పరీక్ష పెట్టాలని,రాబోయే మూడు నెలల పాటు ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు,ఏడు తరగతుల విద్యార్థుల కోసం చివరి రెండు పీరియడ్లు రెమిడీయ ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు మూడు చక్రాల
# బ్యాటరీ వాహనాలు పంపిణీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 18(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ ఎస్పిఎం యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగులకు మూడు చక్రాల బ్యాటరీ వాహనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ పి ఎం యజమాన్యం చేస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయమైనవన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని దీనికి మా తరపున ప్రభుత్వ సహాయ సహకారాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి, చీఫ్ మేనేజర్ రమేష్ రావు, మిల్లుకు సంబంధించిన మేనేజర్ శశికాంత్ , నాగరాజు, తుమ్మ రమేష్, వర్క్ కమిటీ సభ్యులు ముంజం శ్రీనివాస్, శివ ప్రసాద్, రాజేందర్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్
# పోలీసుల ఆకస్మిక దాడి

- ఏడుగురు పేకాటరాయుళ్ళ అరెస్ట్
- 10 వేల 480 రూపాయల నగదు, ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం



**సుల్తానాబాద్, డిసెంబర్ 17(నినాదం న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదే శాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజేష్ టాస్క్ ఫో ర్సు సిబ్బంది కలిసి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్పరిధిలోని గర్రెపల్లి గ్రామ శివారు ప్రాం తంలో కొంత మంది జూదరులు రహస్యంగా నిర్వ హిస్తున్నపేకాట స్థావరం పైఆకస్మిక దాడినిర్వహిం చి, పేకాట ఆడుతున్న బిజిగిరి మల్లేశం,బొట్ల రమే ష్, జెట్టి సంపత్, మద్దెల సుధాకర్,బొల్లం లక్ష్మణ్, గాజుల కిరణ్ కుమార్,బోట్ల రమేష్అను ఏడు గు రు పేకాటరాయుళ్ళని పట్టుకునివారివద్ద నుండి 10 వేల 480 రూపాయల నగదు, ఏడు సెల్ ఫో న్లు ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ ని మిత్తం సుల్తానాబాద్ పోలీస్ వారికి అప్పగించా రు.

# బీద బిడ్డలను పట్టించుకోని ప్రభుత్వాలు ఎందుకు

- మోడల్ స్కూల్‌లో భోజనం బంద్‌పెడితే స్పందించరా
- పేద పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచన చేయాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** పేద బిడ్డను పట్టించుకోని ప్రభుత్వాలు ఎందుకని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. మంత్రి ఇలాఖాలోని మోడల్ స్కూల్‌లో వారం రోజులుగా విద్యార్థులకు బోజనం బంద్ పెట్టితే కనీసం స్పందించేవారు కరువయ్యారనిఆయన విమర్శించారు. బుధవారం ముత్తారం మండలం దర్యాపూర్‌లోని మోడల్ స్కూల్‌ను ఆయన సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. దర్యాపూర్ మోడల్ స్కూల్లో ఏకంగా వారం రోజులుగా విద్యార్థులకు బోజనం పెట్టడం లేదని అన్నారు. ఎనిమిది నెలలుగా బోజనం పెట్టే మహిళా సంఘాల చెందిన నిర్వాహకులకు బిల్లులు రావడం లేదని, ఈ క్రమంలో నిర్వాహకులు ఏమీ చేయలేక బోజనం పెట్టడం లేదన్నారు. గొప్పగా మాటలు చెప్పే ప్రభుత్వ పెద్దలు విద్యార్థులకు బోజనం కూడా పెట్టలేదని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా వందశాతం విఫలం అయ్యారని, ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని మోడల్ స్కూల్‌లో బోజనాలు బంద్ పెట్టిన విషయం తెలిసినా కనీసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పేద పిల్లల బంగారు భవిష్యత్తు గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటి వరకు మోడల్ స్కూల్ విషయంలో జిల్లా అధికారులు, మంత్రి స్పందించకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్షాలపై దాడులకు దిగడం, కేసులు పెట్టించడం ఆపి పరిపాలనపై దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు. ఈ ప్రాంతంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భూదందాలు, ఇసుక మాఫియా ఇతర దందాలపై దృష్టి పెట్టారని, అలా కాకుండా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుపై దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేవలం ఎన్నికలకే పరిమితం కాదని, ప్రజా సమస్యలు ఎక్కడున్నా స్పందిస్తామని, ఎన్ని కేసులు పెట్టినా ముందుకు అడుగులు వేస్తామని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు
# గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థి ఎంపిక



**పెద్దపల్లి, డిసెంబర్18 (నినాదం) :** జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.పట్టణంలోని గాయత్రి లో పీజీ సెకండియర్ చదువుతున్న అప్పన్నపేట గ్రామానికి చెందిన పిడుగు శ్రీకాంత్ ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా సౌత్ జోన్ యూనివర్సిటీ స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఎంపిక కావడం గర్వంగా ఉందని కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ బుధవారం ప్రకటనలోతెలిపారు. డిసెంబర్ 25నుండి జనవరి 05వరకు పంజాబ్ లో జరిగే పోటీలకు హాజరు అవుతారని,ఈ ఘనత సాధించడానికి కళాశాల అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. క్రీడారంగంలో గాయత్రి కళాశాల విద్యార్థులు దక్కించుకుంటున్న ఈ గుర్తింపు విద్యా,క్రీడా రంగాలలో స్పూర్తి దాయకంగా నిలిచేలా చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు అతని విజయవంతమైన ప్రదర్శన కోసం ఆసక్తికరంగా అన్ ఎదురుచూస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందర్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి

- మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హై వే కింద భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు సరైన నష్ట పరిహారం అందించాలని కోరుతూ ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబు కు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ వినపతిపత్రం అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన సుమారు 20మంది భూ నిర్వాసిత బాధిత రైతులతో మంత్రిని కలిసి రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భూ నిర్వాసిత రైతులకు నష్టం జరగకుండా నిజమైన రైతులకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం అందించాలని ఆయన మంత్రి ని కోరారు. అర్హులైన రైతులందరికి ప్రభుత్వం ద్వారా సరైన నష్ట పరిహారం అందేలా తగు చర్యలు చేపడతానని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారని ఆయన తెలిపారు. ఆయన వెంట పుట్ట పాక గ్రామానికి చెందిన పోరెడ్డి తిరుపతి రెడ్డి, చాట్లపల్లి సంతోష్, శీలం ప్రభాకర్, సవాయి గణేష్, ఈసంపల్లి చంద్రమూర్తి, మిట్ట రాజశేఖర్, రేసు అచ్చిబాబు, రొడ్డ సాయి కృష్ణ, రైతులు ఉన్నారు.

# ఫోటోగ్రాఫర్ శివ కుటుంబానికి చేయూత



**పెద్దపల్లి రూరల్, డిసెంబర్18 (నినాదం) :** పెద్దపల్లి మండలం ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అడెపు శివ 22 సం,లు గత పన్నెండు రోజుల క్రితం ఆక్సిడెంట్ లో మరణించగా, బుధవారం మండలంలోని ధర్మాబాద్ గ్రామంలో వారి కుటుంబం సభ్యులకు జిల్లాలోని ఫోటో వీడియో గ్రాఫర్ల సహకారంతో రూ,43,500.ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,పెద్దపల్లి లక్ష్మన్,రంగు మోహన్,చింతల శ్రావణ్,కీర్తి అనిల్,సదయ్య,చందులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన
# హామీలను అమలు చేయాలి



**మంథని టౌన్ డిసెంబర్ 18 (నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బుధవారం మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మున్సిపల్ కార్మికులు ఒకరోజునిరసనదీక్షచేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలరూపాయలు అమలు చేసి కార్మికులందరికీ పర్మినెంట్ చేసే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన హామీలను నెరవేర్చలేదని ప్రభుత్వ నుండి ఎలాంటి స్పందన లేదని ఆయన పేర్కొన్నారు. అలాగే మంథని మున్సిపాలిటీలో పని చేసే కార్మికులకు పెంచిన వెయ్యి రూపాయల వేతనం అమలు కావడం లేదని అన్నారు .అలాగే కార్మికులకు సబ్బులు, నూనెలు ,చెప్పులు, దుస్తుల కూలి డబ్బులు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే ఇవ్వాలని ఎన్ ఎం ఆర్ కార్మికులను కాంటాక్ట్ పద్ధతిలోకి మార్చాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షత వహించగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెటంకల సురేష్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య మద్దతు తెలియజేశారు.



# మినీ జాబ్ మేళాలో 96 మంది అభ్యర్థులు ప్రాథమిక ఎంపిక

- జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎ.రవికృష్ణ

**మంచిర్యాల టౌన్, డిసెంబర్18 (నినాదం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ. టి. ఐ. కళాశాల ఆవరణలో నిర్వహించిన మినీ జాబ్ మేళాలో జిల్లాలోని 96 మంది నిరుద్యోగ అభ్యర్థులు ప్రాథమికంగా ఎంపికయ్యారని జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎ. రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్-కరీంనగర్ సంస్థ లో 220 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 187 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారని, వీరిలో అర్హత గల 96 మంది అభ్యర్థులు ప్రాథమికంగా ఎంపికయ్యారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఎదిగి అద్భుతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐ. టి. ఐ. కళాశాల శిక్షణ అధికారి దత్తాత్రి, మెడ్ ప్లస్ సంస్థ ప్రతినిధులు రాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌డీసీ చైర్మన్‌గా దిల్‌రాజ్ బాధ్యతలు

- అభినందనలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్18 (నినాదం న్యూస్) :** రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా దిల్‌రాజు బుధవారం ఉదయం పదవీ భాధ్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దిల్ రాజ్ ను అభినందించారు. తెలంగాణా లో ఫిలిం ఇండస్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్టీకి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడంలో దిల్ రాజు సేవలు ఎంతగానో ఉపయోగపడ తాయాని ఈ సందర్భంగామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇండియన్ ఫిలిం ఇండస్టీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.

## లోటుపాట్లు సరిచేసుకుంటాం : అక్రమార్కులను వదిలేది లేదు

- 5 నెలల్లో 200 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్18 (నినాదం న్యూస్):** లోటుపాట్లు ఏమైనా ఉంటే వాటిని సవరించుకొని మరింత నిబద్ధతతో హైడ్రా పనిచేస్తోందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వివిధ సందర్భాలలో కోర్టులు ఇచ్చిన తీర్పులకు లోబడి హైడ్రా ముందుకు వెళ్తోంది. ప్రభుత్వం దిశానిర్దేశం మేరకు హైడ్రా పని చేస్తుంది. హైడ్రాను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పలు అధికారాలను కట్టబెట్టింది. సాంకేతి కంగా కూడా మరింత బలంగా తయారవుతుంది. గత 5 నెలల్లో హైడ్రా దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కీలక ప్రకటన చేసింది. హైడ్రా ఏర్పడక ముందు అనుమతిచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. 'అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు జుల్కై 2024కి సిద్ధమై, వాటిలో నివాసం ఉంటే హైడ్రా కూల్చదు. ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం కూల్చక తప్పదు. గతంలో అనుమతులు ఇచ్చి తరువాత రద్దు చేస్తే అవి అక్రమ కట్టడాలే అవుతాయి. అనుమతులు ర్దద్కైనా నిర్మాణాలు జరుగుతుంటే అక్రమ కట్టడాలుగానే పరిగణిస్తాం అన్నారు. పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్న ల్యాండ్ గ్రాబర్స్ చర్యలను హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుంది. మల్లంపేట కొత్వాల్ చెరువు, అవిరీన్‌పూర్‌లో కూల్చివేసినవి అక్రమ కట్టడాలే. ఎఫ్‌టీఎల్ మార్కింగ్ పక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు హైడ్రా ప్రాధాన్యత ఇస్తుంది. 12 చెరువుల్లో కూల్చివేతలు చేపట్టాం.. చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే పనులు మొదలు పెడతాం. 5 నెలల అనుభవాల నుంచి హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళ్తోంది.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇక జైలుకే

- సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్
- వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి
- వాహనాల తనిఖీ నిర్వహించిన పోలీసులు



**సుల్తానాబాద్, డిసెంబర్ 18 (నినాదం న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇక జైలుకే అని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ వాహ నదారులను హెచ్చరించారు. వాహనాలకు సంబం ధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అ న్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని రాజీవ్ రహదారిపై వాహనాల తనిఖీలుని ర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వా హనదారులు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువీక రణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. నిబంధనలను అధిగమిస్తే ఎవరిని ఉపేక్షిం చేది లేదని ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్ర ఇబ్బంది లు ఎదురవుతాయని అన్నారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసె న్స్, ఇన్సూరెన్స్ పొల్యూషన్, ఆర్ సి తదితర పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనం నడిపే టప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. రాం గ్ రూట్లో వెళ్లకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పా టించాలని అన్నారు. అలాగే ద్విచక్ర వాహనంపై ఇద్దరి కన్నా మించివెళ్ళరాదనీ, వాహనానికి సం బంధించిన పత్రాలు లేనిచో కేసులు నమోదు చే స్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీ సు సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు ఎండోమెంట్ అధికారుల విచారణ



**మంథని టౌన్, డిసెంబర్18 (నినాదం న్యూస్) :** మంథని పట్టణంలోనిశ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో గురువారం ఎండోమెంట్ అధికారులు విచారణ చేపడుతున్నట్లు కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ అవధాని మోహన్ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాల యం ఆదాయం వ్యయాలు ,భూములు, ఆభరణాల గురించి స్థానిక దేవాలయ పూజారి తిరునగిరి ప్రసాద్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో పాటు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నాడని ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విచారణ కోసం అధికారులు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విష యంపై మంథని పోలీస్ స్టేషన్లో సైతం సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ విచారణ కార్యక్రమానికి పెద్దలు, పురోహి తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రముఖ రచయిత పెనుగొండకు అరుదైన గౌరవం

- కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

**గుంటూరు, డిసెంబర్18 (నినాదం న్యూస్):** ప్రముఖ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడవిరీ అవార్డు దక్కింది. 'దీపిక అభ్యుదయ వ్యాస సంపుటి'కిగాను కేంద్ర సాహిత్య అకాడవిరీ అవార్డు వరించింది. పెనుగొండ లక్ష్మీనారాయణ గుంటూరులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించి, 2023లో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్తగా గుర్తింపు పొందారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా 21 భాషలకు గాను కేంద్ర సాహిత్య అకాడవిరీ పురస్కారాలను బుధవారం సాహిత్య అకాడవిరీ ప్రకటించింది. వీటిలో ఎనిమిది కవితలు, మూడు నవలలు, రెండు లఘు కథలు, మూడు వ్యాస సంపుటిలు, మూడు సాహిత్య విమర్శకు సంబంధించిన పుస్తకాలు ఉండగా..నాటక, పరిశోధన అంశాలకు సంబంధించి ఒక్కో పుస్తకం ఈ ప్రతిష్మాత్మక అవార్డుకు ఎంపికయ్యాయి. బెంగాలీ, డోగ్రి, ఉర్దూ భాషలకు తర్వాతి దశలో అవార్డులు ప్రకటించనున్నారు. మొత్తం 21 భారతీయ భాషల్లో సాహిత్య రంగంలో సుప్రసిద్ధమైన వ్యక్తులు జ్యూరీ మెంబర్లుగా వ్యవహరించి పలు పుస్తకాలను ఈ ప్రతిష్మాత్మక అవార్డుకు సిఫారసు చేశారు. కేంద్ర సాహిత్య అకాడవిరీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ అధ్యక్షతన బుధవారం సమావేశమైన సాహిత్య అకాడవిరీ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఈ పురస్కారానికి ఎంపికైన పుస్తకాల పేర్లను ప్రకటించింది. విజేతలకు వచ్చే ఏడాది మార్చి 8న ఢిల్లీలో పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డు కింద రూ.లక్ష నగదుతో పాటు శాలువాతో సన్మానిస్తారు. తెలుగు భాషకు సంబంధించి ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, కె.శ్రీనివాస్, జీఎస్ మూర్తి (విహారి) జ్యూరీలుగా వ్యవహరించారు. తెలుగు నుంచి మొత్తం 14 పుస్తకాలను జ్యూరీ సిఫారసు చేయగా.. పెనుగొండ లక్ష్మీనారాయణ రచించిన 'దీపిక' అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటి అవార్డుకు ఎంపికైంది.

# కిమ్స్‌కు వెళ్లిన అల్లు అరవింద్

- బాలుడు శ్రీతేజ్ ఆరోగ్యంపై ఆరా

**హైదరాబాద్, డిసెంబర్18 (నినాదం న్యూస్):** సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఏర్పడి రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కొడుకు శ్రీతేజ్ ఆసపత్రిలో చికిత్స పొందుతున్నారు. తాజాగా కిమ్స్ ఆసుపత్రికి అల్లు అర్జున్ తండ్రి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ వెళ్లారు. శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన ఆరా తీసినట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత శ్రీ తేజ్ కుటుంబ సభ్యులతో సైతం ఆయన మాట్లాడినట్టుగా చెబుతున్నారు.పుష్ప 2 సినిమా ప్రీమియర్ సందర్భంగా అల్లు అర్జున్ ఆ థియేటర్ కి వెళ్లడంతో తొక్కిసలాట ఏర్పడిరది. రేవతి అనే మహిళ మృతిచెందగా ఆమె కుమారుడు శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ రోజు నుంచి శ్రీ తేజ్ కి హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ అల్లు అర్జున్ ప్రకటించి పాతిక లక్షలు సాయం చేస్తామని వెల్లడిరచారు. ఇప్పటికే 10 లక్షల రూపాయలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అంతేకాక చికిత్సకు అవసరమైన ఒక ఇంజక్షన్ కూడా సింగపూర్ నుంచి తెప్పించినట్లుగా తెలుస్తోంది. ఇక తొక్కిసలాట కారణంగా శ్రీ తేజ్ తల్లి రేవతి మరణించింది. ఆ రోజు నుంచి శ్రీ తేజ్ ఆరోగ్య ఇబ్బందికరంగా ఉందని చెబుతున్నారు. నిన్న హైదరాబాద్ సిపి సివి ఆనంద్ తెలంగాణ హెల్త్ సెక్రటరీ క్రిస్టినాతో కలిసి శ్రీ తేజను పరమర్శించారు. శ్రీ తేజ్ ఇంకా స్పృహలోకి రాలేదని, అప్పటి నుంచి వెంటిలేటర్ విరీదనే ఉంచి చికిత్స అందిస్తున్నారని తెలుస్తోంది. ఇక ఈ మేరకు కిమ్స్ హాస్పిటల్ వైద్యులు మంగళవారం ఒక హెల్త్ బులిటెన్ సైతం రిలీజ్ చేశారు.

## మానేరుపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరిన బండి

- రూ.224 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయండి
- కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ వినతి
- సానుకూలంగా స్పందించిన గడ్కరీ



**కరీంనగర్, డిసెంబర్ 18(నినాదం న్యూస్ )** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామాలకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చేందుకు రూ.224 కోట్ల మేరకు సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు, వంతెనల అభివృద్ధికి సంబంధించి పలు అంశంపై గడ్కరీ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ రోడ్ల విస్తరణ పనులకు సంబంధించిన ప్రతిపాదనను ఆయన ముందుంచారు. ప్రధానంగా కేశవపట్నం నుండి పాపయ్యపల్లె మీదుగా సైదాపూర్ వరకు 15 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని, కొడిమ్యాల నుండి గోవిందారం మీదుగా తాండ్రియాల వరకు 30 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని కోరారు. అట్లాగే చొప్పదండి మండలం అర్నకొండ నుండి గోపాల్ రావు పేట మీదుగా మల్యాల చౌరస్తా వరకు 45 కి.మీల మేరకు, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుండి సింగారం మీదుగా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లె వరకు 15 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని విజప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ జిల్లాలోని గుండ్లపల్లి పోతూరు రోడ్ (కి.మీ 18/0- 2), బావుపేట ఖాజీపూర్ కి.మీ2/0-2) వరకు మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం సహా మొత్తం 90 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ పనులకుగాను రూ.224 కోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ విజప్తి చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని బండి సంజయ్ కు హామీ ఇచ్చారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపైనా గడ్కరీ ఆరా తీశారు.

## అన్న ప్రసాద వితరణ



**కరీంనగర్, డిసెంబర్ 18(నినాదం న్యూస్):** లైన్స్ క్లబ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో సందర్భము లయన్ కోల లావణ్య, - అన్నారెడ్డి, పెళ్లిరోజు సందర్భంగా బొమ్మకల్ సెంట్రల్ లైటింగ్ ఇటుక బట్టి వద్ద వలస కూలీలకు 150 మంది పైగా అవసరార్థులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ కాంరెడ్డి నరసింహారెడ్డి, సెక్రెటరీ బట్టు రాజేందర్, లయన్ చింతల కిషన్ పటేల్, జోన్ చైర్ పర్సన్ లయన్ రవికంటి కృష్ణ కిషోర్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందుతుందా అని ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమంతో పాటు వారికి నాణ్యమైన బోజనం అందించాలన్న లక్ష్యంతో నూతన మెనూను అమలు చేస్తోందన్నారు. క్రమం తప్పకుండా నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. కూరగాయలు, బియ్యం భద్రపరచు స్టోర్ రూము, కిచెన్, ఆర్ ఓ ప్లాంట్, కంప్యూటర్ ల్యాబ్, నూత న మెనూ చార్ట్ లను పరిశీలించిన ఆయన నాణ్యత లేని వస్తువులు వినియోగించొద్దని సూచించారు. అనంతరం 8,10వ తరగతి విద్యార్థులతో ముకాముఖీ అయ్యి 8వ తరగతి హిందీ, 10 తరగతి ఇంగ్లీష్ పాఠాలను చదివించి బాగా చదువుతున్నారని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకుని సివిల్ సర్వీసెస్ అధికారులుగా, వైద్యులుగా, ఉపాధ్యాయులుగా, సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. స్టీమ్ ద్వారా వంట చేయు పరికరాలు మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తేవాలని సూచించారు. విద్యార్థులు కంప్యూటర్ విద్యలో నైపుణ్యం సాదించాలని సూచించారు. 17 కంప్యూటర్లు అందుబాటులో ఉండగా కొన్ని పనిచేయడం లేదని మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**టస్సార్ పట్టు వస్త్రాలకు మార్కెటింగ్ కల్పనకు కృషి...**

టస్సార్ పట్టు వస్త్రాలకు మార్కెటింగ్ కల్పనకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం మహాదేవపూర్ మండలం టస్సార్ కాలనీలో పట్టు వస్త్రాలు నేస్తున్న ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టస్సార్ పట్టు వస్త్రాల వ్యాపారాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం స్టాల్ ఏర్పాటు చేయాలని డిఆర్డిఓకు సూచించారు. అలాగే హైదరాబాద్ శిల్పారామంలో పట్టు వస్త్రాలు విక్రయానికి అనువుగా స్టాల్‌ను ఏర్పాటు చేపించినట్లు తెలిపారు. పట్టు వస్త్రాలను ఆన్లైన్ ద్వారా విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ నేస్తున్న పట్టు వస్త్రాలను టెస్కోకు ద్వారా విక్రయాలకు ఆవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టు గుడ్లు నుండి దారం తీస్తున్న తీరును, వస్త్రాలు నేస్తున్న విధానాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించి అభినందించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి వీరలక్ష్మి స్వీట్స్ అండ్ హాట్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాదించాలని సూచించారు. కేంద్రంలో చేస్తున్న తిను బండారాలను పరిశీలించారు. అనంతరం మహాదేవ పూర్ కూడలి వద్ద దసలి పట్టు గుళ్ల నిల్వ ప్రాంతాన్ని పరిశీలించి పట్టు గుళ్లను పరిశీలించారు. పట్టు వస్త్రాలకు మంచి డిమాండ్ ఉందని అన్ని సమస్యలు అదిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవ రావు, డిఆర్డీఓ నరేష్, సెరికల్చర్ అధికారి సమ్మయ్య, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ముక్తి వనం పార్క్ అభివృద్ధికి చర్యలు...**

ప్రసిద్ది గాంచిన కాళేశ్వర క్షేత్రంలోని ముక్తివనం పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలోని ముక్తివనం పార్కును ఆయన పరిశీలించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకులకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని అటవీశాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిరంచ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులను ముక్తి వనం పార్క్ గురించి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ముక్తి వనం పార్కు అభివృద్ది చేయడం వల్ల పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కాళేశ్వర దేవస్థానానికి అతి సమీపంలో ఉన్న పార్కును అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతానికి మరింత ప్రాధాన్యత పెరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహశీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత

### కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల టౌన్ డిసెంబర్ 18 నినాదం న్యూస్** జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్వి టెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధరణి పోర్టల్ లో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాజస్వ మండల అధికారి పరిధిలోని దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నినాదం సినిమా

## 90శాతం సక్సెస్ రేట్



ఇండస్ట్రీలో 90శాతం సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక సంయుక్త మీనన్. రాశి కన్నా వాసి ముఖ్యమన్నట్టు ఆచితూచి సినిమాలను ఎంచుకుంటూ ముందుకెళ్తున్నది ఈ మలయాళ మందారం. ప్రస్తుతం సౌత్‌లో అన్ని భాషలూ కలిపి ఓ అరడజను సినిమాలు ఈ అమ్మాయి చేతిలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఇటీవలే ఓ తెలుగు సినిమాకు ఈ ముద్దుగుమ్మ పచ్చజెండా ఊపేసిందట. పైగా అది లేడీ ఓరియెంటెడ్ సినిమా అని సమాచారం. రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ చిత్రానికి యోగి దర్శకుడు. ఈ సినిమాకు 'రాక్షసి' అనే టైటిల్‌ని అనుకుంటున్నారట. ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈ టైటిల్‌ని రిజిస్టర్ కూడా చేయించినట్టు తెలుస్తున్నది. ఇందులో సంయుక్త పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని వినికిడి. పేరుకు తగ్గట్టే వైల్డ్‌గా ఈ పాత్ర బిహేవ్ చేస్తుందట. అందుకే ఈ కథకు 'రాక్షసి' అనే టైటిల్ అనుకుంటున్నారు. ఈ సినిమా నిర్మాణంలో కూడా సంయుక్త భాగస్వామిగా ఉంటారని తెలుస్తున్నది.

## మానవ గాత్రంతోనే సాధ్యం : రమణ గోగుల



స్వరకర్తగా, గాయకుడిగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడు రమణ గోగుల. కెరీర్‌లో ఎన్నో సూపర్‌హిట్ ఆల్బమ్స్ అందించిన ఆయన గత కొన్నేళ్లుగా ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఆయన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో 'గోదారి గట్టు..' అనే గీతాన్ని ఆలపించారు. ఈ పాట మ్యూజిక్ చార్ట్స్‌లో అగ్రభాగాన కొనసాగుతున్నది. ఇప్పటికే 27 మిలియన్ల వ్యూస్‌ను దక్కించుకుంది. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'సంక్రాంతికి వస్తున్నాం' జనవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా రమణ గోగుల పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'నేను యూఎస్‌లో ఉంటున్నా. వ్యక్తిగత జీవితంలో బిజీ కావడం వల్ల ఇండస్ట్రీకి దూరంగా ఉన్నా. నేను యూఎస్‌లో ఉన్నప్పుడు చిత్ర సంగీత దర్శకుడు భీమ్స్ కాల్ చేసి తప్పకుండా పాట పాడాలని కోరాడు. సాంగ్ పంపిస్తే రెండుసార్లు విన్నా. చాలా బాగా నచ్చింది. అందులో కొత్తదనంతో పాటు మంచి ఫీల్ ఉందనిపించింది. దాంతో తప్పకుండా పాడాలని నిర్ణయించుకున్నా' అన్నారు. చాలా మంది ఫోన్ చేసి పాట బాగుందని, వాయిస్‌లో అదే మ్యాజిక్ ఉందని పొగడటం ఆనందంగా ఉందని, వెంకటేష్ కూడా ఫోన్ చేసి పాట గురించి మెచ్చుకున్నారని రమణ గోగుల తెలిపారు. మళ్లీ మ్యూజిక్ డైరెక్షన్ చేయడానికి సిద్ధంగా ఉన్నానని, తన వద్ద వినూత్నమైన ఐడియాస్ ఉన్నాయని, మంచి కథ, దర్శకుడు కాంబినేషన్ సెట్ అయితే తప్పకుండా కంపోజింగ్‌కు సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. టెక్నాలజీ వల్ల మ్యూజిక్ కంపోజింగ్‌లో మార్పులొచ్చాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సింగర్ అవసరం లేకుండా పాటను తయారుచేయొచ్చని, అయితే పాట తాలూకు ఆత్మ ఆవిష్కృతం కావాలంటే మావన గాత్రంతోనే సాధ్యమని రమణ గోగుల అభిప్రాయపడ్డారు. విదేశాల్లో మల్టీనేషనల్ కంపెనీల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డాటా ఎనలిటిక్స్ ప్రాజెక్ట్స్‌లో బిజీగా ఉండటం వల్ల సినిమాలకు గ్యాప్ వచ్చిందని ఆయన వివరించారు.

## ఆ టైం కెరీయర్ అయిపోయిందనుకున్నా

### మహీరాఖాన్



షారుక్‌ఖాన్‌తో నటించిన రయీస్‌తో ఇండియాలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది పాకిస్థానీ నటి మహీరాఖాన్. సోషల్‌మీడియాలో ఈ భామకున్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే ఈ బ్యూటీ బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌బీర్‌కపూర్‌తో కలిసి సిగరెట్ పట్టుకుని దిగిన ఫొటోలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయని తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పర్సనల్‌గా, ప్రొఫెషనల్‌గా ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారనే విషయంపై మాట్లాడింది. ది లిటిల్ వైట్ డ్రెస్ అంటూ ఓ జాతీయ మీడియాలో తనపై రాసిన కథనం గురించి చెబుతూ.. అప్పుడేం జరుగుతుందో అంతగా గుర్తించలేకపోయానంది. పాక్‌లో మంచి నటిగా పాపులర్ అయిన ఈ నటికి ఏమైందంటూ వచ్చిన వార్తలను చూసి తనకేమైనా పిచ్చి లేసిందా..? అని అనుకున్నానని చెప్పింది. దీంతో ఇక తన కెరీర్ క్లోజ్ అయిపోయిందనిపించిందన్న మహీరాఖాన్.. తన లైఫ్‌లో అవే కష్టతరమైన రోజులని చెప్పింది. ఓ వైపు విడాకుల బాధలో ఉంటే.. మరోవైపు పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌పై ఎఫెక్ట్ పడిందని.. ఈ విషయంలో తాను చాలా సార్లు ఏడ్చిన సందర్భాలున్నాయని చెప్పుకొచ్చింది. తాను సింగిల్ పేరేంట్‌గా ఉన్న టైంలోనే ఈ ఫొటోలు లీక్ అయ్యాయని.. కానీ కష్టకాలంలో తన అభిమానులు మద్దతుగా నిలిచారంది మహీరాఖాన్. ఇప్పుడీ ఎమోషనల్ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## ఒజీలో డీజే టిల్లు భామ నేహాశెట్టి



టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న మోస్ట్ క్రేజీయెస్ట్ సినిమా ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్‌కు సంబంధించిన స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందట.. ఈ పాటలో డీజే టిల్లు భామ నేహాశెట్టి మెస్మరైజ్ చేయబోతుందట. పవన్ కల్యాణ్‌తో నేహాశెట్టి స్టెప్పులేయబోతుందన్న వార్తలపై ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. ఈ అప్‌డేట్‌ను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూలీ లవర్స్ అండ్ ఫ్యాన్స్. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన ఓజీ గ్లింప్స్.. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఈ ఇద్దరు త్వరలోనే బాక్సాఫీస్ వద్ద పోరుకు రెడీ



యాక్టర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా దశాబ్దాలుగా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తున్న స్టార్ సెలబ్రిటీ ఉపేంద్ర. ఇక సహజత్వానికి దగ్గరగా ఉండే సినిమాలతో తనదైన ముద్ర వేసుకున్నాడు టాలెంటెడ్ డైరెక్టర్ వెట్రిమారన్. ఈ ఇద్దరు త్వరలోనే బాక్సాఫీస్ వద్ద పోరుకు రెడీ అవుతున్నారు. వెట్రిమారన్ డైరెక్షన్‌లో విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ విడుదల పార్ట్ 2. డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కథనందిస్తూ.. దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'యూఐ'. రీష్మా నానయ్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీ కూడా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ టైం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఉపేంద్ర, వెట్రిమారన్ టీం ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఇద్దరు ఒక్క చోట చేరి షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు. రెండు సినిమాలు సక్సెస్ అవ్వాలని కోరుకుంటూ ఒకరికొకరు ఆల్ ది బెస్ట్ చెప్పుకున్నారు. ఇప్పుడీ ఇద్దరు ఒకే ఫ్రేమ్‌లో ఉన్న స్టిల్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఒకటి కన్నడ నుంచి తెలుగులో.. మరొకటి తమిళం నుంచి తెలుగులో విడుదల అవుతున్న నేపథ్యంలో.. టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ క్రేజీ సినిమాల మధ్య ఫైట్ ఎలా ఉండబోతుందనే దానిపై క్యూరియాసిటీ పెంచేస్తుంది.

## నాగచైతన్య, సాయిపల్లవి శివతండవం



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం తండేల్. చందూ మొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పటికే విడుదల చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా తండేల్ సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. శివశక్తి ఫుల్ సాంగ్‌ను డిసెంబర్ 22న తెలుగు, హిందీ, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. చైతూ, సాయిపల్లవి శివతాండవం చూపించబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోంది తండేల్. ఈ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741